


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు





సంపుటి : 1 సంచిక : 85 పేజీలు : 8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా గురువారం 5 ఫిబ్రవరి 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE : 85 PAGES : 8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : Dr. B.R. AMBEDKAR KONASEMA DIST THU 5 FEBRUARY 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Dr. B.R. Ambedkar Konasema Dist, Narasarao Peta,Bapatla,Visakhapatnam,Kakinada,Ongole, Kadapa,Thadepalligudem,SPSR Nellore, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur, Tirupati,Chittor,Kurnool,Anantapur


## ముగిసిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ భేటీ

### రెండున్నర గంటలపాటు సాగిన చంద్రబాబు, పవన్ కల్యాణ్ సమావేశం

- వైసీపీ కుట్రలు, కూటమి సమన్వయంపై ప్రధానంగా చర్చ
- రాజ్యసభ స్థానాలు, నామినేటెడ్ పదవుల భర్తీపై సమాలోచనలు
- క్షేత్రస్థాయిలో ఉమ్మడి కార్యాచరణకు నిర్ణయం



**పెన్ పవర్ డెస్క్:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మధ్య అమరావతిలో జరిగిన కీలక భేటీ ముగిసింది. ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నివాసంలో ఈ సమావేశం సుమారు రెండున్నర గంటల పాటు కొనసాగింది. రాష్ట్రంలో తాజా రాజకీయ పరిణామాలు, కూటమి పక్షాల మధ్య సమన్వయం, భవిష్యత్ కార్యాచరణ వంటి అనేక కీలక అంశాలపై ఇరువురు నేతలు సుదీర్ఘంగా చర్చించారు. ప్రధానంగా, వైసీపీ అనుసరిస్తున్న వైఖరి పైనే ఈ సమావేశంలో ఎక్కువగా చర్చ జరిగినట్లు తెలుస్తోంది. కుల రాజకీయాలను రెచ్చగొట్టడం ద్వారా వైసీపీ లబ్ధి పొందేందుకు ప్రయత్నిస్తోందని, ఆ పార్టీ పన్నుతున్న వ్యూహాలను సమర్థవంతంగా ఎదుర్కోవాలని ఇరువురు నేతలు నిర్ణయించుకున్నారు. వైసీపీ ట్రాప్‌లో పడకుండా కూటమి శ్రేణులను అప్రమత్తం చేసేందుకు ఉమ్మడి వ్యూహంతో ముందుకు సాగాలని తీర్మానించుకున్నారు. క్షేత్రస్థాయిలో టీడీపీ, జనసేన కార్యకర్తల మధ్య వైసీపీ చిచ్చు పెట్టేందుకు ప్రయత్నిస్తోందని, అందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఇరువురు నేతలు ఓ అభిప్రాయానికి వచ్చారు. ఈ భేటీలో రాజకీయ అంశాలతో పాటు పరిపాలనాపరమైన విషయాలు కూడా ప్రస్తావనకు వచ్చాయి. త్వరలో ఖాళీ కానున్న నాలుగు రాజ్యసభ స్థానాల భర్తీపై నేతలు ప్రాథమికంగా చర్చించినట్లు సమాచారం. అలాగే, చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న నామినేటెడ్ పదవుల భర్తీ ప్రక్రియను వేగవంతం చేయాలని కూడా నిర్ణయించినట్లు తెలుస్తోంది. వివిధ కార్పొరేషన్లకు ఛైర్మన్లతో పాటు డైరెక్టర్ల నియామకంపై కూడా సమాలోచనలు జరిపారు. టీడీపీ, జనసేన, బీజేపీ మధ్య క్షేత్రస్థాయిలో సమన్వయం మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ఈ సమావేశంలో అభిప్రాయానికి వచ్చినట్లు తెలుస్తోంది. తిరుమల లడ్డూ ప్రసాదం వంటి అంశాలపై వైసీపీ సోషల్ మీడియాలో చేస్తున్న విష ప్రచారాన్ని

- మిగతా2లో



## ఆ విషయం తెలియని వాళ్లు నాకు క్యాన్సర్ అని రాశారు

- క్యాన్సర్‌పై అవగాహన పెంచాలని మెగాస్టార్ పిలుపు
- నిర్లక్ష్యం వల్లే ముప్పు.. ముందస్తు గుర్తింపుతోనే రక్షణ
- తనకు జరిగిన కోలనోస్కోపీ టెస్టుపై ఆసక్తికర వ్యాఖ్యలు
- అవగాహన కోసం షార్ట్ ఫిలిమ్స్ తీస్తానన్న చిరంజీవి

- మిగతా2లో

## రాష్ట్రంలో జంగిల్ రాజ్ నడుస్తోంది



- అంబటి రాంబాబు ఇంటికి వెళ్లిన జగన్... కూటమి ప్రభుత్వంపై ఆగ్రహం
- మాజీ మంత్రి అంబటి రాంబాబు కుటుంబాన్ని పరామర్శించిన జగన్
- మూడేళ్లలో తిరిగి అధికారంలోకి వస్తామని కూటమికి ఘాటు హెచ్చరిక
- టీడీపీ శ్రేణుల దాడిలో ధ్వంసమైన అంబటి ఇంటిని, వాహనాలను పరిశీలన
- తిరుమల నెయ్యి వివాదంపై స్పందిస్తూ చంద్రబాబుపై విమర్శలు

**పెన్ పవర్ డెస్క్:** గుంటూరులో మాజీ మంత్రి అంబటి రాంబాబు కుటుంబాన్ని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఖూనీ అయిపోయిందని, జంగిల్ రాజ్ నడుస్తోందని జగన్ తీవ్రంగా విమర్శించారు. దాడులు చేసిన వారిని వదిలేసి, బాధితులపైనే కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం నాడు గుంటూరు పర్యటనలో భాగంగా, ఇటీవల దాడికి గురైన అంబటి నివాసానికి వెళ్లిన జగన్, ధ్వంసమైన ఇంటిని, వాహనాలను పరిశీలించారు. గుడి నుంచి వస్తున్న అంబటిపె

- మిగతా2లో



## మాకంటే వారి వద్దే శక్తిమంతమైన ఆయుధాలు

- బలూచ్ తిరుగుబాటుదారుల వద్ద అమెరికన్ అడ్వాన్స్‌డ్ ఆయుధాలు ఉన్నాయి
- బలూచ్ తిరుగుబాటుదారుల వద్ద ఉన్న ఆయుధాలు తమ సైన్యంలో కూడా లేవన్న ఆసిఫ్
- ఈ ఆయుధాలు వారికి ఎక్కడి నుంచి వస్తున్నాయన్న పాక్ రక్షణ మంత్రి
- వీరిపై పాక్ సైన్యం పూర్తి స్థాయిలో దాడి చేస్తుందని వెల్లడి

- మిగతా2లో



## పవన్ ఆంధ్రాలో రాజకీయాలు చేసుకోవాలి..

### ఇక్కడ ఆయన మాట విని ఓటేసే వారు లేరు: మహేశ్ గౌడ్

- తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ తరఫున పవన్ ప్రచారం చేస్తారంటూ వార్తలు
- పవన్ తెలంగాణ వ్యతిరేకి అని ఆరోపించిన మహేశ్ గౌడ్
- పవన్‌ను బీజేపీ నేతలు 'భిక్షాం దేహీ' అని అడిగారంటూ ఎద్దేవా

- మిగతా2లో

## 2.5 కోట్ల ఆధార్ కార్డులను డీయాక్టివేట్ చేసిన కేంద్రం

- గుర్తింపు మోసాలను అరికట్టేందుకు కేంద్రం చర్యలు
- దేశవ్యాప్తంగా మరణించిన 2.5 కోట్ల మంది ఆధార్ నంబర్ల రద్దు
- పార్లమెంటులో వెల్లడించిన కేంద్ర మంత్రి జితిన్ ప్రసాద
- ఆధార్ భద్రతకు బయోమెట్రిక్ లాక్, ఫేస్ అథెంటికేషన్ ఫీచర్లు
- డేటాబేస్ శుద్ధీకరణలో భాగంగా యూఐడీఏఐ ఈ నిర్ణయం




- మిగతా2లో

## ఎన్‌హెచ్‌ఆర్‌సీని ఆశ్రయించిన వైసీపీ

- ఏపీలో తమ నేతలపై దాడులంటూ ఎన్‌హెచ్‌ఆర్‌సీకి ఫిర్యాదు
- మాజీ మంత్రుల ఇళ్లపై దాడులు, దళిత కార్యకర్త హత్యపై విచారణకు విజ్ఞప్తి
- రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయని, రాజ్యాంగ వ్యవస్థ బలహీనపడిందని ఆరోపణ
- తమ ఫిర్యాదుపై కమిషన్ సానుకూలంగా స్పందించిందని తెలిపిన వైసీపీ నేతలు
- ఏపీకి నిజనిర్ధారణ కమిటీని పంపే అవకాశం ఉందని వెల్లడి

**పెన్ పవర్ డెస్క్:** ఆంధ్రప్రదేశ్‌లో తమ పార్టీ నేతల ఇళ్లపై జరిగిన దాడులు, ఒక దళిత కార్యకర్త హత్య ఘటనలపై వైసీపీ జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్‌సీ)ని ఆశ్రయించింది. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా విఫలమయ్యాయని, మానవ హక్కుల ఉల్లంఘనలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ సమగ్ర విచారణ జరపాలని కోరింది. బుధవారం నాడు ఢిల్లీలో వైసీపీ బృందం ఎన్‌హెచ్‌ఆర్‌సీ ఛైర్‌పర్సన్ జస్టిస్ వి. రామసుబ్రమణియన్‌ను

- మిగతా2లో





## ప్రభుత్వాలు శాశ్వతం కాదు

### రాజ్యసభలో కమల్ హాసన్ తొలి ప్రసంగం

- రాజ్యసభలో తొలిసారి ప్రసంగించిన నటుడు, ఎంపీ కమల్ హాసన్
- సినిమా ద్వారానే తాను పార్లమెంటుకు వచ్చానని వెల్లడి
- ఏ ప్రభుత్వమూ శాశ్వతం కాదని, అధికారం అశాశ్వతమని వ్యాఖ్య
- ద్రావిడ నేతలు పెరియార్, అన్నాదురైలను గుర్తు చేసుకున్న కమల్
- ప్రగతిశీల ప్రజాస్వామ్యంతో యువత ఎదగాలని పిలుపు

ప్రముఖ నటుడు, మక్కల్ నీది మయ్యం (వీచీవీ) అధినేత కమల్ హాసన్ రాజ్యసభలో తన తొలి ప్రసంగంతో ఆకట్టుకున్నారు. బుధవారం నాడు బడ్జెట్ సమావేశాల్లో

- మిగతా2లో



## వెనుకబడిన వర్గాలను మైక్రో ఎంట్రప్రెన్యూర్లుగా తీర్చిదిద్దాలి

- ఆదరణ-3 ద్వారా కులవృత్తులకు ఆధునిక పరికరాల పంపిణీకి చర్యలు
- రూ.60 కోట్ల సాస్కీ నిధులతో బీసీ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణం
- బీసీ హాస్టళ్లలో మార్చిలోగా ఆర్వో ప్లాంట్ల ఏర్పాటుకు నిర్ణయం
- 6 జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ స్కూళ్లను జూనియర్ కాలేజీలుగా అప్‌గ్రేడ్

- మిగతా2లో

వెనుకబడిన వర్గాలను (బీసీ) కేవలం సంక్షేమ లబ్ధిదారులుగా పరిమితం చేయకుండా, వారిని సూక్ష్మ పారిశ్రామికవేత్తలుగా (మైక్రో ఎంట్రప్రె న్యూర్లు), ఎంఎస్ఎంఈలుగా తీర్చిదిద్దడమే లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఇందుకు అనుగుణంగా పటిష్టమైన కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. బుధవారం సచివాలయంలో బీసీ సంక్షేమ శాఖపై ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. కులవృత్తుల వారికి ఆధునిక సాంకేతికతను అందించే లక్ష్యంతో 'ఆదరణ-3' పథకం ద్వారా ఆధునిక పనిముట్లను పంపిణీ చేసేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. విద్యా రంగంలో బీసీ విద్యార్థులకు అత్యుత్తమ మౌలిక వసతులు కల్పించడంపై

## తెలుగు రాష్ట్రాల్లో భారీగా ఎయిడ్స్ మరణాలు..




### ఐటీ రంగంలో విస్తరిస్తున్న హెచ్ఐవీ

- 2020-24 మధ్య కాలంలో ఎయిడ్స్ కారణంగా దేశ వ్యాప్తంగా 1.81 లక్షల మంది మృతి
- ఏపీలో 32,642 మంది... తెలంగాణలో 11,498 మంది మృతి
- విదేశీ తరహా జీవనశైలి వల్ల ఐటీ రంగంలో విస్తరిస్తున్న వైరస్

- మిగతా2లో

## ఎడిటర్ వ్యూ

# సామాన్యుడికి అభయం లేని బడ్జెట్!

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ దీర్ఘకాలిక ప్రణాళికల్ని చూపిస్తూ.. 'సామాన్యులను ప్రస్తుతానికి ఇలాగే సర్దుకోండి' అన్నట్టు ఉంది. ఆర్థిక సర్వే ప్రకారం దేశ ఆర్థిక వ్యవస్థ నిలకడగా, పటిష్టంగా ఉంది. కనుక ఆ ప్రభావంతో బడ్జెట్‌లో ప్రజలకు నేరుగా మంచి ప్రయోజనాలు ఉండొచ్చని ఆశించిన వారికి భంగపాటు అయింది. ఈసారి ద్రవ్యలోటుని అదుపులో ఉంచడం, రానున్న రోజుల్లో స్థూల ఆర్థిక వ్యవస్థను బలీయంగా ఉంచడానికి ప్రయత్నించడమన్నవి ప్రాధాన్యతలుగా మారి, సంక్షేమం, ఆర్థిక సమానత్వంతో కూడిన వృద్ధి అన్నవి వెనక బడ్డాయి.. జన సామాన్యానికి కొత్త పథకాలు, అభయం ఇచ్చే హామీలు, కేటాయింపులు లేవు.. దేశీయ మౌలిక వసతులు ఏర్పాటు, పరిశ్రమలకు ఊతం కల్పిస్తూ మూలధన వ్యయం పెంచుతున్నట్లు ప్రకటించారు.. ఆ దిశగా 12 లక్షల కోట్లు ప్రతిపాదన చెయడం ఇదే మొదటిసారి.. చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ప్రోత్సాహం బాగుంది. కానీ ఎగుమతుల విషయంలో ప్రపంచ పరిణామాల మధ్య ఎంతమేరకు వర్కవుట్ అవుతుందో చూడాలి. బడ్జెట్‌లో తలపెట్టిన హై స్పీడ్ కారిడార్లు, ఖనిజ కారిడార్లు, పర్యాటక రంగంపై ఫోకస్ ద్వారా అవి తెచ్చే లాభాలకు, పరోక్షంగా వాటివల్ల ప్రజలకు, పర్యావరణానికి, హక్కులకు కలిగే నష్టాలతో బేరీజు వేసి వాస్తవ స్థితిని చూడాల్సి ఉంటుంది. విద్యా, నైపుణ్య రంగాలకు కేటాయింపులు బాగానే ఉన్నా, భవిష్యత్‌ని, ఉపాధిలేమి, నిరుద్యోగితని దృష్టిలో పెట్టుకుంటే ఇంకా చాలా అవసరం. విద్యా వైద్య రంగాలకు కేటాయింపులు అవసరమైన స్థాయిలో లేవు.. బడుగు వర్గాల సంక్షేమం కూడా ఆశించిన స్థాయిలో కేటాయింపులను నోచుకోలేదు.. రాష్ట్రాలకు పన్నుల్లో వాటా పెంచాల్సింది. సంపన్నులకు కొంచెం బాధ్యత పెంచి, సామాన్యులకు కొంచెం భారం తగ్గిస్తే దేశ ఆర్థిక వ్యవస్థకు కూడా మంచి జరిగేది. మొత్తానికి త్రీడీ కళ్లద్దాలతో చూస్తే దారి చివర నున్నటి భవనం. కానీ నడవ డానికి మాత్రం గతుకుల రోడ్డు ఉన్నట్టుంది.

# వెనుకబడిన వర్గాలను మైక్రో ఎంట్రప్రెన్యూర్లుగా తీర్చిదిద్దాలి

- మొదటి పేజి తరువాయి
సమీక్షలో ప్రధానంగా చర్చించారు. రాష్ట్రంలో రూ.60 కోట్ల సాస్కీ నిధులతో కొత్తగా బీసీ రెసిడెన్షియల్ పాఠశాలలు, హాస్టళ్ల నిర్మాణాన్ని చేపట్టాలని సీఎం ఆదేశించారు. ఇప్పటికే ఉన్న 814 బీసీ సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు సురక్షితమైన తాగునీరు అందించేందుకు రూ.17 కోట్ల వ్యయంతో మార్చిలోగా ఆర్వో ప్లాంట్లను ఏర్పాటు చేస్తామని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. హాస్టళ్లలో పారిశుధ్యం, విద్యార్థులకు అందించే ఆహారం నాణ్యత విషయంలో ఏమాత్రం రాజీ పడొద్దని, అత్యుత్తమ ప్రమాణాలు పాటించాలని చంద్రబాబు స్పష్టం చేశారు.
విద్యార్థుల ఆరోగ్యం, విద్యాబోధన వంటి అన్ని అంశాల్లోనూ ఉత్తమ పద్ధతులను (బెస్ట్ ప్రాక్టీసెస్) అనుసరించాలని సూచించారు. విద్యార్థుల విద్యాపరమైన పురోగతిని పర్యవేక్షించేందుకు వీలుగా అపార్ (ూూూ=) ఐడీలను నమోదు చేసి, అనుసంధానం చేయాలని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్మాణ దశలో ఉన్న బీసీ భవనాల పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే పేరుతో నడుస్తున్న 6 రెసిడెన్షియల్ పాఠశాలలను జూనియర్ కళాశాలల స్థాయికి అప్‌గ్రేడ్ చేయాలని నిర్ణయించారు. రాబోయే రోజుల్లో ప్రతి నియోజకవర్గంలో ఒక బీసీ రెసిడెన్షియల్ పాఠశాల ఏర్పాటు చేసే ఆలోచన ఉందని ముఖ్యమంత్రి వెల్లడించారు. బీసీ స్టడీ సర్కిళ్లను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని, కూటమి ప్రభుత్వం వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని, వారికి ప్రయోజనం చేకూరేలా పథకాలు రూపొందించాలని చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

## ఆ విషయం తెలియని వాళ్లు నాకు క్యాన్సర్ అని రాశారు

ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ కిమ్స్ ఆసుపత్రిలో జరిగిన ఓ కార్యక్రమంలో మెగాస్టార్ చిరంజీవి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన క్యాన్సర్‌పై అవగాహన, ముందస్తు గుర్తింపు ప్రాధాన్యత గురించి మాట్లాడుతూ, కొన్ని కీలకమైన వ్యక్తిగత అనుభవాలను పంచుకున్నారు. క్యాన్సర్‌పై పోరాటాన్ని ఒక ఉద్యమంలా చేపట్టాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా తన ఆరోగ్యం గురించి ఓ ఆసక్తికర విషయాన్ని చిరంజీవి వెల్లడించారు. తాను ఎంతో ఆరోగ్యకరమైన జీవనశైలిని పాటిస్తానని, అయినా ముందుజాగ్రత్తగా కోలనోస్కోపీ పరీక్ష చేయించుకున్నానని తెలిపారు. ఆ పరీక్షలో నాన్-క్యాన్సరస్ పాలిప్స్ (అశీఅ-ఝఅఎవతీశీబం జూశీశ్రీఎజూం) కనపడటంతో వాటిని తొలగించారని చెప్పారు. అయితే, దీనిపై అవగాహన లేని కొందరు జర్నలిస్టులు తనకు క్యాన్సర్ వచ్చిందని, దాని నుంచి బయటపడ్డానని రాశారని, అది వాస్తవం కాదని స్పష్టం చేశారు. క్యాన్సర్‌గా మారే చిన్న అవకాశాన్ని కూడా తీసుకోకూడదనే ఉద్దేశంతోనే ఆ పరీక్ష చేయించుకున్నానని అన్నారు. అలాగే, తాను క్రమం తప్పకుండా పీఎస్ఏ (ూూూ) వంటి పరీక్షలు చేయించుకుంటూ ఉంటానని తెలిపారు.శరీరం చెప్పే మాటను వినాలని, 'నాకు రాదులే' అనే నిర్లక్ష్యం పనికిరాదని చిరంజీవి గట్టిగా చెప్పారు. తన స్నేహితుడు ఒకరు లంగ్ క్యాన్సర్ బారిన పడినా, తొలిదశలోనే గుర్తించడం వల్ల చికిత్సతో బయటపడి గత పదేళ్లుగా ఆరోగ్యంగా జీవిస్తున్నారని ఉదహరించారు. జీవనశైలి, వాతావరణం, వంశపారంపర్య కారణాల వల్ల ఎవరికైనా క్యాన్సర్ రావొచ్చుని, కానీ 90 శాతం కేసుల్లో తొలిదశలో గుర్తిస్తే నయం చేయవచ్చని వివరించారు.
ముఖ్యంగా మహిళల ఆరోగ్యంపై దృష్టి సారించాలని చిరంజీవి కోరారు. 9 నుంచి 14 ఏళ్లలోపు బాలికలకు హెచ్‌పీవీ (నూం) వ్యాక్సిన్ వేయిస్తే, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ (ఖవతీజఱఝశ్రీ ఝఅఎవతీ) బారిన పడకుండా 100 శాతం రక్షించవచ్చని వైద్యులు చెబుతున్నారని గుర్తుచేశారు. 45 ఏళ్లలోపు మహిళలు కూడా ఈ వ్యాక్సిన్ తీసుకోవడం మంచిదని సూచించారు. తరచూ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా గర్భాశయ సంబంధిత సమస్యలను కూడా ముందుగానే గుర్తించవచ్చని ఆయన అన్నారు.భారత్‌లో ప్రతి సంవత్సరం 14 లక్షల కొత్త క్యాన్సర్ కేసులు నమోదవుతున్నాయని, ప్రతి నిమిషానికి ముగ్గురు ఈ వ్యాధి బారిన పడుతున్నారని గణాంకాలు చెబుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితిని మార్చాలంటే పోలియో, మశూచి నిర్మూలన తరహాలో క్యాన్సర్‌పై కూడా ఒక ఉద్యమంలా పోరాడాలని పిలుపునిచ్చారు. పొగాకు, ధూమపానం వంటి దురలవాట్లకు దూరంగా ఉండాలని హితవు పలికారు. క్యాన్సర్‌పై ప్రజల్లో అవగాహన పెంచేందుకు తనవంతు బాధ్యతగా భవిష్యత్తులో షార్ట్ ఫిలిమ్స్ నిర్మించడానికి సిద్ధంగా ఉన్నానని చిరంజీవి ప్రకటించారు. ప్రఖ్యాత క్యాన్సర్ వైద్య నిపుణులు డాక్టర్ నోరి దత్తాత్రేయుడిని కలిసిన కొద్దిరోజులకే కిమ్స్ నుంచి ఆహ్వానం రావడం దైవ సంకల్పంగా భావించానని, అందుకే వెంటనే అంగీకరించానని తెలిపారు.

## పవన్ ఆంధ్రాలో రాజకీయాలు చేసుకోవాలి..

ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. పవన్ ఒక ఆంధ్ర నాయకుడని, ఆయన తెలంగాణ వ్యతిరేకి అని ఘాటుగా వ్యాఖ్యానించారు. పవన్ తన రాజకీయాలను ఆంధ్రాలోనే చేసుకోవాలని, తెలంగాణలో ఆయన ప్రచారం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదని స్పష్టం చేశారు.తెలంగాణలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీకి మద్దతుగా పవన్ కల్యాణ్ ప్రచారం చేస్తారనే వార్తలు వస్తున్న నేపథ్యంలో మహేశ్ గౌడ్ ప్రాధాన్యత సంతరించుకున్నాయి.“బీజేపీ నేతలు పవన్ కల్యాణ్‌ను భిక్షాం దేహీ అని అడిగారు“ అని ఆయన ఎద్దేవా చేశారు. గతంలో పవన్ తెలంగాణ గురించి చాలా నీచంగా మాట్లాడారని, అలాంటి వ్యక్తి మాటలు విని ఇక్కడి ప్రజలు ఓట్లు వేయరని అన్నారు. ఆయన మాటలను ఎవరూ విశ్వసించరని, ఆయన ప్రభావం తెలంగాణ రాజకీయాలపై శూన్యమని స్పష్టం చేశారు.

## 2.5 కోట్ల ఆధార్ కార్డులను డీయాక్టివేట్ చేసిన కేంద్రం

గుర్తింపు మోసాలను అరికట్టే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. దేశవ్యాప్తంగా మరణించిన 2.5 కోట్లకు పైగా వ్యక్తుల ఆధార్ నంబర్లను డీయాక్టివేట్ చేసినట్లు కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద బుధవారం పార్లమెంటుకు తెలిపారు. ఆధార్ డేటాబేస్ కచ్చితత్వాన్ని, సమగ్రతను కాపాడేందుకు దేశవ్యాప్తంగా చేపట్టిన శుద్ధీకరణ కార్యక్రమంలో భాగంగా ఈ చర్యలు తీసుకున్నట్లు ఆయన వివరించారు.ప్రపంచంలోనే అతిపెద్ద బయోమెట్రిక్ గుర్తింపు వ్యవస్థ అయిన ఆధార్ సుమారు 134 కోట్ల మంది వినియోగదారులను కలిగి ఉంది. మరణించిన వారి ఆధార్ నంబర్లను దుర్వినియోగం చేసి సంక్షేమ పథకాలను పొందడం, ఇతర మోసాలకు పాల్పడటం వంటివి నిరోధించడానికి ఈ డీయాక్టివేషన్ ప్రక్రియ చాలా అవసరమని మంత్రి పేర్కొన్నారు.
ఆధార్ దుర్వినియోగాన్ని తగ్గించడానికి భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (ఖ×ణాూ×) అనేక భద్రతా చర్యలు తీసుకుంటున్నట్లు జితిన్ ప్రసాద తెలిపారు. ఇందులో భాగంగా వినియోగదారులు తమ బయోమెట్రిక్స్‌ను లాక్/అన్‌లాక్ చేసుకునే సదుపాయం, లావాదేవీల సమయంలో లబ్ధిదారు భౌతికంగా ఉన్నట్లు నిర్ధారించే 'లైవ్‌నెస్ డిటెక్షన్' ఫీచర్‌తో కూడిన ఫేస్ అథెంటికేషన్, ఆధార్ సెక్యూర్ క్యూఆర్ కోడ్, ఆఫ్‌లైన్ ఈ-కేవైసీ వంటివి అందుబాటులోకి తెచ్చినట్లు వివరించారు. వినియోగదారుల ప్రధాన బయోమెట్రిక్ సమాచారాన్ని యూఐడీఏఐ ఎవరితోనూ పంచుకోదని, డేటాను ఎన్‌క్రిప్టెడ్ ఫార్మాట్‌లో భద్రపరచడం తప్పనిసరి చేసిందని ఆయన స్పష్టం చేశారు.

# రాష్ట్రంలో జంగిల్ రాజ్ నడుస్తోంది

- మొదటి పేజి తరువాయి
టీడీపీ కార్యకర్తలు కర్రలు, రాడ్లతో దాడి చేశారని, పోలీసుల సమక్షంలోనే కార్లను పగలగొట్టారని ఆరోపించారు. బాధితుడైన అంబటిని అరెస్ట్ చేసి, దాడి చేసిన వారికి స్టేషన్ బెయిల్ ఇవ్వడం దారుణమని అన్నారు.
ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ, “ఇలాంటి దాడులతో వైసీపీ నాయకులను భయపెట్టగలమనుకుంటే మీ అంత మూర్ఖుడు లేడు. ఎల్లకాలం ఇదే ప్రభుత్వం ఉండదు. మూడేళ్లలో మా ప్రభుత్వం వస్తుంది. అప్పుడు వడ్డీతో సహా చెల్లిస్తాం“ అంటూ చంద్రబాబు ప్రభుత్వానికి ఘాటు వార్నింగ్ ఇచ్చారు. చేసిన తప్పులకు చంద్రబాబు, పవన్ కల్యాణ్, నారా లోకేశ్ లెక్కలు చెల్లించాల్సి ఉంటుందని హెచ్చరించారు.అనంతరం తిరుమల నెయ్యి వివాదంపై కూడా జగన్ స్పందించారు. నెయ్యిలో ఎలాంటి కల్తీ జరగలేదని ల్యాబ్ నివేదికలు స్పష్టం చేశాయని, కేవలం తిరుమల ప్రతిష్ఠను దెబ్బతీసేందుకే చంద్రబాబు కుట్రపూరితంగా తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు.

## మాకంటే వారి వద్దే శక్తిమంతమైన ఆయుధాలు

పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ బలూచిస్థాన్‌లో జరుగుతున్న తిరుగుబాటు దాడులపై సంచలన వ్యాఖ్యలు చేశారు. బలూచ్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్ఏ) తిరుగుబాటుదారుల దగ్గర అమెరికన్ అడ్వాన్స్‌డ్ ఆయుధాలు ఉన్నాయని, అవి పాక్ సైన్యంలో కూడా లేవని ఆయన జాతీయ అసెంబ్లీలో కీలక ప్రకటన చేశారు.ఆసిఫ్ మాట్లాడుతూ, తిరుగుబాటుదారుల దగ్గర ఒక్కొక్కటి రూ.20 లక్షల విలువైన రైఫిల్స్, 4,0005,000ల డాలర్ల విలువైన థర్మల్ వెపన్ సైట్స్, నైట్ విజన్ డివైసెస్ ఉన్నాయని వెల్లడించారు. “ఇలాంటి రైఫిల్ మన సైన్యంలో లేదు. ఈ అమెరికన్ ఆయుధాలు వారికి ఎక్కడి నుంచి వస్తున్నాయి? ఎవరు డబ్బు చెల్లిస్తున్నారు?” అని ఆయన ప్రశ్నించారు.బలూచ్ తిరుగుబాటుదారుల నాయకత్వం ఆఫ్ఘనిస్థాన్‌లో ఉందని, అక్కడి నుంచే తిరుగుబాటుదారులకు మద్దతు అందుతోందని ఆసిఫ్ ఆరోపించారు. బలూచిస్థాన్ ప్రావిన్స్ పరిమాణం పెద్దది కావడం, తిరుగుబాటుదారులు అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ ఉపయోగించడం వల్ల భద్రతా బలగాలు కష్టపడుతున్నాయని ఆయన ఒప్పుకున్నారు.పాకిస్థానీ పంజాబీలను బీఎల్ఏ టార్గెట్ చేస్తోందని ఆసిఫ్ తెలిపారు. “వీరితో చర్చలు జరపలేము. పాక్ సైన్యం పూర్తి స్థాయిలో వారిపై దాడి చేస్తుంది” అని హెచ్చరించారు.

# ప్రభుత్వాలు శాశ్వతం కాదు

- మొదటి పేజి తరువాయి
భాగంగా రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరిగిన చర్చలో ఆయన పాల్గొన్నారు. ఏ ప్రభుత్వమూ శాశ్వతం కాదని, అధికారం ఎవరికీ శాశ్వతం కాదనే విషయాన్ని గుర్తుంచుకోవాలని ఆయన హితవు పలికారు.“వివిధ రంగాలకు చెందిన వారు తమ ప్రజల తరఫున మాట్లాడేందుకు ఈ సభలోకి ప్రవేశించడానికి అనేక ద్వారాలు తెరుచుకుంటాయి. నాకు మాత్రం సినిమా ద్వారా ఆ ద్వారం తెరుచుకుంది“ అని కమల్ హాసన్ తన ప్రసంగాన్ని ప్రారంభించారు. తనకు మద్దతిచ్చిన తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. పెరియార్, సి.ఎన్. అన్నాదురై, మహాత్మా గాంధీ వంటి మహనీయుల ప్రభావం తన ఆలోచనలు, రాజకీయాలపై ఉందని పేర్కొన్నారు.
“మా భాష, సంస్కృతి, హక్కులపై ఎలాంటి దాడి జరిగినా ఎదుర్కోవాలని నేర్పిన సి.ఎన్. అన్నాదురై నాకు తమిళాన్ని పరిచయం చేశారు“ అని కమల్ గుర్తుచేసుకున్నారు. ప్రజాస్వామ్యంపై మాట్లాడుతూ, “ఈ ప్రజాస్వామ్య రథం భేదాభిప్రాయాలను అధిగమించి ముందుకు సాగాలి కానీ, ప్రజలను అణచివేయకూడదు. దానిని మేము అనుమతించం“ అని హెచ్చరించారు.
ప్రపంచ చరిత్రలో ఏ ప్రభుత్వమూ శాశ్వతంగా నిలవలేదని, ప్రస్తుత ప్రభుత్వం కూడా అందుకు అతీతం కాదని స్పష్టం చేశారు.“పిల్లలు గమనిస్తున్నారు, జెన్-జీ తరం చూస్తోంది. ఎదుగుతున్న ప్రగతిశీల ప్రజాస్వామ్యంతో పాటు వారిని కూడా ఎదగనివ్వండి. అప్పుడే రేపటి భవిష్యత్తు మనదవుతుంది“ అని యువతకు పిలుపునిచ్చారు. కమల్ హాసన్ ప్రసంగానికి సభ్యుల నుంచి మంచి స్పందన లభించింది.

# తెలుగు రాష్ట్రాల్లో భారీగా ఎయిడ్స్ మరణాలు..

ఏపీ, తెలంగాణల్లో ఎయిడ్స్ మరణాలు ఆందోళనకర స్థాయిలో ఉన్నాయి. గత ఐదేళ్లలో హెచ్ఐవీ బారిన పడి మరణించిన వారి సంఖ్య ఆందోళన కలిగిస్తోంది. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన గణాంకాల ప్రకారం... 2020-2024 మధ్య కాలంలో దేశ వ్యాప్తంగా 1.81 లక్షల మంది హెచ్ఐవీ కారణంగా చనిపోయారు. వీరిలో తెలుగు రాష్ట్రాల్లో మరణించిన వారి సంఖ్య 44,140గా ఉంది.
ఏపీలో 32,642 మంది చనిపోగా... తెలంగాణలో 11,498 మంది మృతి చెందారు. మరో షాకింగ్ విషయం ఏమిటంటే... ఐటీ రంగంలో హెచ్ఐవీ వైరస్ విస్తృతంగా వ్యాపిస్తోంది. ఈ విషయాన్ని జాతీయ ఎయిడ్స్ నియంత్రణ వ్యవస్థ వెల్లడించింది. విదేశీ తరహా జీవనశైలికి అలవాటు పడటం ఐటీ రంగంలో హెఐవీ వ్యాప్తి కావడానికి కారణమవుతోందని తెలిపింది. ఈ రంగంలో హెచ్ఐవీ పరీక్షల సంఖ్యలను పెంచాల్సి ఉందని సూచించింది.

# ఎన్‌హెచ్‌ఆర్‌సీని ఆశ్రయించిన వైసీపీ

- మొదటి పేజి తరువాయి
కలిసి ఫిర్యాదు అందజేసింది. మాజీ మంత్రులు అంబటి రాంబాబు, జోగి రమేశ్ ఇళ్లపై జరిగిన దాడులతో పాటు, దళిత కార్యకర్త హత్యకు సంబంధించిన వివరాలను కమిషన్‌కు సమర్పించింది. టీడీపీ శ్రేణులు పథకం ప్రకారమే ఈ దాడులకు పాల్పడ్డాయని, ప్రతిపక్ష నేతలను భౌతికంగా అంతమొందించే ప్రయత్నాలు చేశారని ఆరోపించారు. ఇందుకు సంబంధించిన వీడియోలు, ఫొటోలను ఆధారాలుగా అందజేశారు.

సమావేశం అనంతరం వైసీపీ నేతలు మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో దళితులపై దాడులు పెరిగాయని, మాజీ మంత్రులపై పెట్రోల్ బాంబులతో దాడికి యత్నించారని మాజీ మంత్రి మేరుగు నాగార్జున ఆవేదన వ్యక్తం చేశారు. దాడులు జరుగుతున్న సమయంలో పోలీసులు ప్రేక్షకపాత్ర పోషించారని, రాష్ట్రంలో రాజ్యాంగ వ్యవస్థ బలహీనపడిందని ఆదిమూలపు సురేష్ విమర్శించారు. కొందరు నేతలు రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించాలని డిమాండ్ చేశారు.
తమ ఫిర్యాదుపై ఎన్‌హెచ్‌ఆర్‌సీ ఛైర్‌పర్సన్ సానుకూలంగా స్పందించారని వైసీపీ నేతలు తెలిపారు. ఏపీ డీజీపీ నుంచి నివేదిక కోరడంతో పాటు, వాస్తవాలను తెలుసుకునేందుకు ఒక నిజనిర్ధారణ బృందాన్ని రాష్ట్రానికి పంపే అవకాశం ఉందని వారు వెల్లడించారు. ఈ బృందంలో ఎంపీలు వైవీ సుబ్బారెడ్డి, మిథున్ రెడ్డి, గురుమూర్తి, మాజీ మంత్రులు తదితరులు ఉన్నారు. హత్యకు గురైన దళిత కార్యకర్త సల్మాన్ సోదరుడు కూడా తమ గ్రామంలో శాంతిని కాపాడాలని కమిషన్‌ను కోరారు.

# ముగిసిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ భేటీ

- మొదటి పేజి తరువాయి
సమష్టిగా తిప్పికొట్టాలని, ఇందుకోసం కూటమిలోని మూడు పార్టీల నేతలు కలిసి ఉమ్మడి మీడియా సమావేశాలు నిర్వహించాలని పవన్ సూచించినట్లు సమాచారం. రాబోయే 15 ఏళ్లు కూటమే అధికారంలో కొనసాగేలా పటిష్టమైన భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకోవాలనే దిశగా కూడా వీరి మధ్య చర్చలు సాగినట్లు తెలుస్తోంది.నిన్న కేబినెట్ భేటీకి ముందు
చంద్రబాబు, పవన్ క్లుప్తంగా మాట్లాడుకున్నప్పటికీ, అన్ని అంశాలపై విపులంగా చర్చించేందుకు ఈరోజు ప్రత్యేకంగా భేటీ అయ్యారు.

# అగ్ని ప్రమాద బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుంది.

- ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా




**కిర్లంపూడి/ప్రత్తిపాడు,పెన్ పవర్, ఫిబ్రవరి 04:** అగ్ని ప్రమాద బాధిత కుటుంబాన్ని ప్రభుత్వాన్ని విధాల ఆదుకుంటుందని ప్రతిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా అన్నారు. ప్రత్తిపాడు మండలంలోని ఇ గోకవరం గ్రామంలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధితులకు వరుపుల సత్యప్రభ రాజా ఆర్థిక సాయం అందించారు.గ్రామానికి చెందిన గూడెం రాజు తాటాకు ఇల్లు ఇటీవల అగ్ని ప్రమాదానికి గురై రాజు కుటుంబం సర్వం కోల్పోయారు.దీంతో ఎమ్మెల్యే సత్యప్రభ రాజా బుధవారం తహసీల్దార్ ఎం సూర్యప్రభతో కలిసి బాధిత కుటుంబాన్ని పరామర్శించి దుస్తులు,నిత్యావసర సరుకులు,ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకొంటుందన్నారు.ఆమె వెంట తహసీల్దార్ ఎం సూర్యప్రభ,సీబీఎన్ ఆర్మీ కో ఆర్డినేటర్ యాళ్ల జగదీష్,ఉత్తరకంచి సర్పంచ్ మంతెన వెంకటరమణ,లంపకలోవ సొసైటీ మాజీ చైర్మన్ గొంతిన సురేష్,రాష్ట్ర యువత కార్యదర్శి లొండ లోవరాజు,నాయకులు యర్రాబత్తుల గోవిందు నాయుడు,నిమ్మల రాంబాబు,జువ్విన తిరుపతి రావు,ఒమ్మి కృష్ణ,చీకట్ల నాని,కుండల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

పెన్ పవర్
కాకినాడ
డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా

# ఆదిత్య యూనివర్సిటీ కి లింక్డ్ఇన్ టాలెంట్ ఇండియా 2025 అవార్డు




**గండేపల్లి, పెన్ పవర్, ఫిబ్రవరి ,4:**గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ: ఆదిత్య యూనివర్సిటీ కి లింక్డ్ఇన్ టాలెంట్ ఇండియా 2025 అవార్డు ను ప్రధానం చేసినట్టు ఛాన్సలర్ డా. నల్లమిల్లి శేషారెడ్డి తెలియజేసారు. ఈ అవార్డును ముంబై లోని జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్లో జరిగిన లింక్డ్ఇన్ టాలెంట్ కనెక్ట్ సెషన్ ఇండియా 2026 కార్యక్రమంలో ప్రో-ఛాన్సలర్ డా. ఎన్. సతీష్ రెడ్డి ఈ ప్రతిష్టాత్మక అవార్డు అందుకున్నారు అని డా. శేషారెడ్డి అన్నారు. యూనివర్సిటీ ఈ అవార్డు రావడానికి కృషి చేసిన ఉపాధ్యాయ సిబ్బంది కి ఆయన అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా డా. ఎన్. సతీష్ రెడ్డి మాట్లాడుతూ లింక్డ్ ఇన్ ద్వారా తమ యూనివర్సిటీ విద్యార్థులు అత్యధిక సర్టిఫికేషన్ కోర్సులలో శిక్షణ పొందినందుకు గాను ఈ అవార్డు లభించింది అన్నారు. మూడవ మరియు నాల్గవ సంవత్సరం బిటెక్ విద్యార్థులకు అత్యధిక మందికి ఈ కోర్సులలో సర్టిఫికేషన్ పొందినందుకు గాను ఈ ప్రతిష్టాకరమైన గుర్తింపు లభించింది అన్నారు. విద్యార్థులకు వివిధ కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు పొందుటకు ఈ సర్టిఫికేషన్ కోర్సులు ఎంతో ఉపయోగపడతాయని డా. సతీష్ రెడ్డి తెలియజేసారు. తమ యూనివర్సిటీకి అవార్డు రావడం పట్ల ప్రో.ఛాన్సలర్ డా. ఎం.శ్రీనివాస రెడ్డి, వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ .ఎం.బి. శ్రీనివాస్,ప్రో.వైస్ ఛాన్సలర్లు డా. ఏ. రమేష్,డా. ఎస్. రమాశ్రీ,డా. రవి తంగజమ్ , రిజిస్ట్రార్ డా. జి. సురేష్ వివిధ విభాగాల డీన్ లు ఆనందం వ్యక్తం చేశారు.ఖ

# భూహక్కుల రక్షణకు పట్టాదారు పాస్ పుస్తకాలు





–జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్

**అంబాజీపేట, పెన్ పవర్, ఫిబ్రవరి 4:** ఈ కేవైసీ ఆధార్, మ్యుటేషన్ వివరాలు సరిపోల్చకుండా ఎట్టి పరిస్థితులలోను పట్టాదారు పాసు పుస్త కాలను పంపిణీ చేయరాదని జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ క్షేత్రస్థాయి సిబ్బందిని ఆదేశించారు. బుధవారం స్థానిక మండల పరిధిలోని మొసలపల్లి గ్రామంలో పర్యటించి పంచాయతీ కార్యాలయం వద్ద పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ రామాలయం వీధిలో ఫ్యామిలీ సర్వే నిర్వహణ తీరు సర్వే ప్రక్రియలో భాగంగా గృహ సందర్శన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాల ఖచ్చితత్వాన్ని పరిశీలించిన పిమ్మటనే రైతులకు ప్రతి నెల రెండో తేదీ నుండి తొమ్మిదో తేదీ లోపు వారం రోజులపాటు పంపిణీ చేయాలన్నారు. రీసర్వే పూర్తి గ్రామాల్లో రాజముద్రతో కూడిన పట్టాదారు పాసు పుస్తకాలు ఖచ్చితత్వంతో ఉన్నాయో లేదో స్వయంగా వ్యక్తిగతంగా పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు ఆదేశాలు జారీ చేశారు.

భూహక్కుల రక్షణకు పట్టాదారు పాస్ పుస్తకాలు కీలకంగా మారాయన్నారు. కోనసీమ జిల్లా రెవెన్యూ సిబ్బంది కృషితో భూ రికార్డులు అత్యంత పారదర్శకంగా తీర్చిదిద్ది రైతులకు పంపిణీ చేయాల న్నారు..డిజిటల్ అసి స్టెంట్లు, గ్రామ సచివాలయ సిబ్బంది, యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేలో ఇంటింటి సర్వే డిజిటల్ అసిస్టెంట్ ద్వారా నిర్వహణ తీరును అడిగి తెలుసుకున్నారు .

ఒకే కార్డుతో ప్రభుత్వ పథకాలు, పౌర సేవల పర్యవేక్షణ కు అనుగుణంగా ఫ్యామిలీ కార్డును ప్రభుత్వం రూపొందించి సర్వేను చేపట్టిందన్నారు. దీనిలో భాగంగా రియల్ టైమ్ గవర్నెన్స్ ద్వారా వివరాలు డిజిటల్ అసిస్టెంట్లు యాప్ ద్వారా ఇంటింటి సందర్శనల ద్వారా వివరాలు సేకరి స్తున్నారని ప్రతి కుటుంబ సభ్యులు వీరికి పూర్తిగా సహకరించి వివరాలకు అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. త్వరలో కార్డుల జారీ చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించిందన్నారు .25 రకాల వివరాలతో పాటు వివిధ అంశాలను కూడా పొందుపరచాలన్నారు. .పూర్తి సమాచారాన్ని క్రోడీకరించి, జూన్ నాటికి కార్డుల పంపిణీకై చర్యలు చేపట్టాలన్నారు. సుపరిపాలన అందించే దిశగా, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పౌర సేవలను మరింత పారదర్శకంగా ప్రజలకు చేరవేసేందుకు ఒక విప్లవాత్మక మైన అడుగును ప్రభుత్వం వేసిందన్నారు, ప్రతి కుటుంబాన్ని ఒక యూనిట్ గా పరిగణించి, వారి సమగ్ర సమాచారంతో కూడిన యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేలో ఇంటింటి సర్వే సచివాలయ సిబ్బంది చేపట్టారన్నారు.అన్ని ఒకే చోట లభించేలా.ప్రతి కుటుంబానికి స్మార్ట్ ఫ్యామిలీ కార్డ్ జారీ అవుతుందన్నారు. ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్మెంట్ సిస్టమ్ అమలు ద్వారా కుటుంబ సాధికారత సాధించాలన్నారు.

.ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, పౌర సేవలను ఒకే గొడుగు కిందకు తీసుకు రావాలని ప్రభుత్వం సంకల్పిం చిందనీ దానికి అనుగుణంగా సర్వే చేపట్టామన్నారు. ప్రభుత్వ శాఖల వద్దఉన్న సమాచారాన్ని క్రోడీకరించి

ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం ద్వారా ప్రతి ఒక్కరికీ లబ్ది చేకూర్చవచ్చునని తెలిపారు. ఈ బృహత్తర కార్యక్రమానికి సాంకేతిక వెన్నెముకగా రియల్ టైమ్ గవర్నెన్స్ ఆధ్వర్యంలోని డేటా లేక్ ను వినియోగిస్తున్నట్లు స్పష్టం చేశారు. ఆర్టీజీఎస్ వద్ద ఉన్న సమాచారాన్ని ప్రామాణికంగా తీసుకుని ఇతర శాఖలు కూడా వాడుకోవాలనీ సూచించారు. ఇకపై క్యూఆర్ కోడ్ లతో కూడిన స్మార్ట్ ఫ్యామిలీ కార్డులను పంపిణీ

చేయాలని లక్ష్యంగా నిర్దేశించార న్నారు. కుటుంబంలోని సభ్యుల వ్యాక్సినేషన్ వివరాలు, ఆధార్, ఎస్ఎంఎస్ ఐడీ కుల ధృవీకరణ పౌష్టిహార స్థితి, రేషన్ కార్డు విద్యా ర్థుల చదువులు, వృద్ధులు, వితంతువులకు అందే పెన్షన్ల వరకు అన్ని వివరాలను ఈ కార్డు ద్వారా ట్రాక్ చేసేలా వ్యవస్థ రూపకల్పన జరుగుతుందన్నారు. కేవలం పెన్షన్లు, రేషన్ వంటి

పథకాలకు మాత్రమే ఈ వ్యవస్థను పరిమితం చేయకుండా పౌరులకు సంబంధించిన స్టాటిక్, డైనమిక్ డేటాను ఎప్పటికప్పుడు నమోదు చేస్తూ వారి జీవితంలోని ప్రతి దశలో ప్రభుత్వ సేవలు సులభంగా అందేలా చూడాలన్నదే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమన్నారు. కొన్ని పథకాలకు లబ్దిదారుల ఎంపికలో ఎదురవుతున్న సవాళ్లను ఈ వ్యవస్థ ద్వారా అధిగ మించ వచ్చనన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో స్వర్ణాంధ్ర విజన్ యూనిట్ ద్వారా కుటుంబ వివరాలు నిరంతరం అప్డేట్ అయ్యే లా ఇకపై చర్యలు తీసు కుంటారన్నారు. ఆధార్ సహా అన్ని వివరాలు ఈ ఒక్క కార్డు ద్వారానే తెలిసేలా స్పష్టమైన వ్యవస్థ సిద్ధం అవుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి. మమత డిప్యూటీ ఎంపీడీవో అబ్బాస్ ఆలీ, తహసీల్దార్ ల చినబాబు తదితరులు పాల్గొన్నారు


# విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి.



జిల్లా విద్యాశాఖ అధికారి,పి రమేష్.

**కిర్లంపూడి, పెన్ పవర్,ఫిబ్రవరి 04:** విద్యార్థులకు న్యాన్యమైన విద్యను అందించాలని జిల్లా విద్యాశాఖ అధికారి పి రమేష్ అన్నారు. బుధవారం కిర్లంపూడి మండలం ముక్కొల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను డి ఈ ఓ, పి రమేష్ అకస్మిక తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన తరగతి గదులను సందర్శించి,విద్యార్థులతో మాట్లాడి,వారి అభ్యాస సామర్థ్యాలను పరీక్షించారు.వంటగదులను పరిశీలించి,మధ్యాహ్న భోజనం నాణ్యతను తనిఖీ చేశారు.విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలని పథకం నిర్వాహకులకు సూచించారు. విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన నాణ్యమైన విద్యాబోధన చేయాలని ఉపాధ్యాయులను ఆదేశించారు.పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు.

# కూటమి ప్రభుత్వంతోనే రహదారుల అభివృద్ధి



-ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ.

**కిర్లంపూడి/ప్రత్తిపాడు,పెన్ పవర్, ఫిబ్రవరి 04:**రహదారుల అభివృద్దే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా అన్నారు.మండలంలోని ఒమ్మంగి గ్రామంలో రూ 15 లక్షల నిధులతో నిర్మించే మూడు రహదారుల నిర్మాణ పనులకు బుధవారం ఎమ్మెల్యే సత్యప్రభ రాజా శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రహదారుల అభివృద్ధికి తమ కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.పల్లె పండగ 2.0 కార్యక్రమంలో భాగంగా ప్రత్తిపాడు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిబిఎన్ ఆర్మీ కోఆర్డినేటర్ యాళ్ల జగదీష్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సుంకర సోమరాజు,ఉత్తరకంచి సర్పంచ్ మంతెన వెంకటరమణ,జనసేన మండల అధ్యక్షులు రామకుర్తి కామేష్,యువ నాయకులు జువ్విన తిరుపతిరావు,కొప్పన నాని,సుంకర భవాని,గొరగడ్ల సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# మడికి వద్ద శరవేగంగా సర్వీస్ రోడ్డు నిర్మాణం -

## ఇంకను తేలని చెముడులంక పరిధి



**ఆలమూరు, పెన్ పవర్, ఫిబ్రవరి 04;**మడికి కూరగాయ మార్కెట్ నుంచి చొప్పెల్ల రైస్ మిల్ వరకు నాలుగు లైన్ల 216 ఎ జాతీయ రహదారికి సర్వీసు రోడ్డు నిర్మాణం అత్యంత వేగవంతంగా జరుగుతున్నాయి. ఇందులో మండలంలోని మడికి వద్ద బుధవారం నిర్మాణ పరిస్థితి చూస్తే ఈ నెలాఖరుకి పూర్తయ్యేలా కనిపిస్తున్నది. కానీ చెముడులంక పరిధి చూస్తే ఇంతవరకు పనులు ప్రారంభించలేదు. గాంధీనగరం పరిధి డ్రైనేజీ నిర్మాణం చేపట్టినప్పటికీ కొన్ని అడ్డంకుల కారణంగా పూర్తి చేయలేక పోయారు. ఆర్డీవో పి.శ్రీకర్ 2025 డిసెంబర్ 18 న హైవే, స్థానిక మండల అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆ సమయంలో చెముడులంక పరిధిలో ఉన్న బాధితులు తమ గూడును ఆయన వద్ద వెలిబుచ్చుకున్నారు. నిజానికి ఈ సర్వీస్ రోడ్డు మడికి కూరగాయల మార్కెట్ నుండి చొప్పెల్ల లాకుల వరకు సుమారు మూడు కిలోమీటర్ల మేర మంజూరు కాగా నిర్మాణం చేపట్టారు. తొలుత ఆక్రమణల తొలగింపుకు చర్యలు చేపట్టారు. అయితే చెముడులంక పరిధిలో పనులు మొదలు పెట్టేందుకు కాంట్రాక్టర్లు రావడం గ్రామస్తులు అడ్డుకోవడంతో పనులు ఆగాయి. అయితే ముందుగా ఖాళీ ప్రదేశాలను శుభ్రం చేసి కల్వర్టులు, డ్రైనేజీ, డివైడర్ వ్యవస్థ వంటివి నిర్మిస్తూ ముందుకు వెళుతున్నట్లు కాంట్రాక్టర్లు తెలిపారు. అయితే సమస్య ఉన్న చోట ఉన్నత అధికారులు, స్థానికలతో చర్చలు జరిపి చర్యలు తీసుకోవాలని యంత్రాంగానికి సూచనలు ఉన్నాయి. ఈ రోడ్డు జాతీయ రహదారి మార్జిన్ వైట్ గీత నుంచి 12 మీటర్ల వరకు ఈ సర్వీస్ రోడ్ నిర్మాణానికి ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే మొత్తం 12 మీటర్లలలో ప్రస్తుత రోడ్డుకు మార్జిన్ గా మీటరు, ఒక మీటరు డివైడర్, ఆ తర్వాత 7.5 మీటర్లు సర్వీస్ రోడ్, మీటర్ నర డ్రైనేజీ నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఆ తర్వాత మరో మీటరు విద్యుత్తు స్తంభాల ఏర్పాటుకు కేటాయిస్తారు. ఇలా 12 మీటర్ల వెడల్పుతో ఈ సర్వీస్ రోడ్డు ఎంతో అనువుగా తయారవుతుందన్నారు.

**చెముడులంక పరిధిలోనే ఎక్కువ నష్టం బాధితుల ఆవేదన**

మొత్తం మూడు కిలోమీటర్ల పొడవులో చెముడులంక గ్రామ పరిధిలోనే అత్యధిక షాపులు, ఇల్లు ఉన్నాయని తీవ్రంగా నష్టపోతున్నామని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే పూర్తిస్థాయిలో భూ సేకరణ చేపట్టినట్లు నేషనల్ హైవే అధికారులు చెప్తుంటే కొందరు గఅహ నిర్మాణదారులు తమకు అంత వెడల్పుకు సంబంధించి డబ్బులు ఇవ్వలేదని స్థానికులు వివరించారు. చెముడులంక పాత గ్రామ కంఠం పరిధిలో జాతీయ రహదారికి ఆరున్నర మీటర్లు మాత్రమే స్థలం ఉందని మిగిలిన ఐదున్నర మీటర్లకు నష్టపరిహారం ఇవ్వాలని వారు పట్టుబడుతున్నారు. దీనిపై స్పందించి గత ఏడాది డిసెంబర్ లో వచ్చిన ఆర్డీవో పి.శ్రీకర్ రెవెన్యూ, హైవే రికార్డులను పరిశీలించిన అనంతరం చర్యలు తీసుకుంటామని బాధితులకు హామీ ఇచ్చి వెళ్లారు. దీనితోపాటు ఇక్కడ జాతీయ రహదారిపై అటు ఇటు రాకపోకలకు అధికారికంగా డివైడర్ లేదని దీంతో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని ఆర్డీవో దృష్టికి ఇప్పటికే వారు తీసుకెళ్లారు. సమస్య ఉన్న చోట పరిస్థితిని సమీక్షించి చర్యలు తీసుకుందామని ఆయా ప్రదేశాలను నిలుపుదల చేసి ఖాళీ ప్రదేశాలలో పనులు పూర్తి చేయాలని అప్పుడే ఆర్డీవో చివరగా ఆదేశించడం జరిగింది. అయితే ఇప్పటికే భారీ వఅక్షాలు సైతం చెముడులంక పరిధిలో తొలగించారు. అయితే ఉన్నతి అధికారులు వచ్చి తమ సమస్యను పరిష్కరిస్తారని చెముడులంక వాసులు ఎదురు చూస్తున్నారు.

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసీఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి.-ఏఓ నాగం సుధామాధురి.



కిర్లంపూడి,పెన్ పవర్, ఫిబ్రవరి 4: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారిణి నాగం సుధామాధురి అన్నారు. బుధవారం కిర్లంపూడి మండలం పాలెం గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగం సుధామాధురి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రైతులు తమ పంట పొలాల్లో భూసార పరీక్ష ఆధారంగా ఎరువులు వాడుకోవాలని సూచించారు. పంటలు వేసుకున్న వెంటనే విధిగా పంట నమోదుతోపాటు ఈకేవైసీ చేయించుకోవాలని సూచించారు. వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు పంపిణీ చేస్తున్న పలు రకాల పథకాలను వాటి ఉపయోగాలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకురాలు విజయరాణి, పలువురు రైతులు పాల్గొన్నారు.

## శ్రీ గీతం స్కూల్ అధినేత వి ఎస్ పి చౌదరి కుటుంబ సభ్యులను పరామర్శించిన పరిమి బాబు



**గండేపల్లి, పెన్ పవర్, ఫిబ్రవరి, 4 :** ఇటీవల అకస్మాత్తుగా గుండెపోటుతో మరణించిన శ్రీ గీతం స్కూల్ అధినేత వి ఎస్ పి చౌదరి అత్తయ్య ఎన్నన్నా సుశీల కుటుంబ సభ్యులను టిడిపి సీనియర్ నాయకులు, మాజీ సొసైటీ అధ్యక్షులు పరిమి బాబు బుధవారం పరామర్శించారు.సుశీల భర్త అయిన కృష్ణార్జున చౌదరిని,వి ఎస్ పి తండ్రి వెంకట్రావును వివరాలు అడిగి తెలుసుకున్నారు.సుశీల ఆత్మకు శాంతి చేకూరాలని,మరణించిన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఆయన వెంట మండల తెలుగు యువత అధ్యక్షుడు సుంకవల్లి రమేష్,పి.సారంగబాబు తదితరులు ఉన్నారు.

## జగ్గంపేట డిగ్రీ కళాశాలలో ఉచిత కంటి వైద్య శిబిరం




**జగ్గంపేట, పెన్ పవర్, ఫిబ్రవరి 4:** జగ్గంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ డి.చెన్నారావు ఆధ్వర్యంలో కంటి వైద్య పరీక్షల అవగాహన మరియు ఉచిత కంటి వైద్య పరీక్షల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సర్వేంద్రియానం నయనం ప్రదానం అని తెలియజేశారు. విద్యార్థులకు కంటిచూపు క్షీణించడానికి గల కారణం ప్రస్తుత ఆధునిక పరికరాలను ఎక్కువగా ఉపయోగించడం, మరియు ఆరోగ్యకర ఆహారపదార్థాలు తీసుకోకపోవడం వలన జరుగుతున్నాయని తెలియజేశారు. కిరణ్ ఐ కేర్ నుండి విచ్చేసిన ఒప్టిమెట్రిస్ట్ విజయ్ కుమార్ కంటి భద్రతపై అవగాహన కల్పించారు. విద్యార్థులకు మరియు ఉపాధ్యాయులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జుయాలజీ మరియు కామర్స్ డిపార్ట్మెంట్లు సంయుక్తంగా నిర్వహించగా శిబిరంలో 145 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి 30 మంది విద్యార్థులకు కంటి సమస్యలు ఉన్నాయని నిర్ధారించి ఆసుపత్రికి పంపించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ సి. హెచ్. బాలరాజు, ఐ. క్యూ.ఏ.సి కో-ఆర్డినేటర్ డాక్టర్ పి .వి.వి. సత్యనారాయణ, ఆద్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం

- ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**జగ్గంపేట, పెన్ పవర్, ఫిబ్రవరి 4:** పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఒక వరం అని, పేద కుటుంబాలు వైద్యకోసం దరఖాస్తు చేసిన వెంటనే సీఎం నిధులు మంజూరు చేస్తున్నారని జగ్గంపేట ఎమ్మెల్యే, టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ అన్నారు. జగ్గంపేట మండలం ఇర్రిపాక శివ కేశవుల క్షేత్రం వద్ద జగ్గంపేట మండలం మన్యంవారిపాలెం గ్రామానికి చెందిన గుర్రం శ్రీనుకు రూ.3.07లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా సహాయం కోరిన ప్రతి ఒక్కరికి సాయం మంజూరు అవుతుందన్నారు. అదేవిధంగా ఆంధ్ర రాష్ట్రాన్ని అన్ని రంగాలను అభివృద్ధి చేయడంలో కూటమి ప్రభుత్వం ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నేత పాలచర్ల నాగేంద్ర చౌదరి, పోట్రూ కృష్ణ , పోట్రూ రాముడు, బొడ్డు బుజ్జి, దేవర లోవ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కొమరాజులంకలో క్యాన్సర్ పై అవగాహన ర్యాలీ




**రావులపాలెం పెన్ పవర్ ఫిబ్రవరి4:**ఎస్ఎంఎఫ్‌జి గ్రామశక్తి బ్యాంకు రావులపాలెం బ్రాంచ్ ఆధ్వర్యంలో కొమరాజులంక గ్రామంలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని క్యాన్సర్ అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలను ఎక్కువగా ప్రభావితం చేసే రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్‌తో పాటు దవడ క్యాన్సర్‌పై ప్రజలకు అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ భాష క్యాన్సర్ లక్షణాలు, ముందస్తు గుర్తింపు, చికిత్స విధానాలపై వివరించారు. అలాగే సంస్థ కోఆర్డినేటర్ రాంబాబు మాట్లాడుతూ, క్యాన్సర్‌పై భయం కాకుండా అవగాహనతో ముందుకెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామశక్తి బ్యాంకు సిబ్బంది పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు.కార్యక్రమంలో భాగంగా క్యాన్సర్ నివారణపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. అదేవిధంగా అవసరమైన సుమారు 100 మందికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని అవగాహన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేసిన జ్యోతుల నవీన్




**జగ్గంపేట, పెన్ పవర్, ఫిబ్రవరి 4:** జగ్గంపేట మండలం గుర్రపాలెం గ్రామ సచివాలయ ప్రాంగణంలో బుధవారం మీ భూమి మీ హక్కు కార్యక్రమంలో భాగంగా రాజముద్రతో కూడిన పాస్ పుస్తకాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ ముఖ్య అతిథిగా హాజరై రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపిలో కొత్త పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ కార్యక్రమాలు విజయవంతంగా జరుగుతున్నాయన్నారు. రైతులు, ప్రజలు అంతా ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. భూములు రీసర్వే పూర్తి అయిన గ్రామాల్లో రైతులకు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. కొత్త పాసు పుస్తకాలు పంపిణీని రైతులకు నూతన సంవత్సర కానుకగా ముఖ్యమంత్రి చంద్రబాబు అందిస్తున్నారని అన్నారు. టైటిలింగ్ యాక్టు తీసుకువచ్చి గత ప్రభుత్వం అధినేత జగన్ ఫోటోను ముద్రించుకుని అందించారని ప్రజల్లో భూముల భద్రతలో పలు అనుమానాలు తలెత్తి ప్రభుత్వానికి వ్యతిరేక ఓటువేసి, కేవలం 11 సీట్లకే పరిమితం చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. గత ప్రభుత్వ చర్యలపై అన్ని వర్గాలు ప్రజలు అసంతృప్తి నేపథ్యంలో రీ సర్వే తప్పులను సరిదిద్ది కొత్త పాసుపుస్తకాలు ఇస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చుచున్నామని తెలిపారు. భూమే ప్రాణంగా బతికే రైతులకు భూ సమస్యలు లేకుండా చేయడం మన ప్రజా ప్రభుత్వం లక్ష్యమని అన్నారు. గత ప్రభుత్వం అసంబద్ధంగా తెచ్చిన ల్యాండు టైటలింగు యాక్టు రద్దుతో ప్రజలకు అభద్రతను దూరం చేశామని తెలిపారు. కొత్త పాసు పుస్తకాలు పంపిణీ ప్రతి ఇంట్లో కొత్త సంతోషాన్ని తెస్తోందని, పాసు పుస్తకాలుపై తమ ఫోటోలకు నాటి పాలకులు రూ 22 కోట్లు తగలేశారని అన్నారు. ప్రజలకు భూ వివాదాలు లేకుండా చేయడం అనేది ప్రథమ కర్తవ్యం కావాలని నిర్దిష్ట సమయాన్ని లక్ష్యంగా పెట్టుకుని అధికార్లు పనిచెయ్యాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట తహసీల్దార్ జీవిఆర్ రమేష్, మండల టిడిపి అధ్యక్షులు జీను మణిబాబు, జగ్గంపేట సొసైటీ చైర్మన్ బుర్రి సత్తిబాబు, రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు అడబాల వెంకటేశ్వరరావు, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు దేవరపల్లి మూర్తి, రాయి సాయి, దాట్ల సూరిబాబు రాజు, పడాల రాంబాబు, పడాల బాలాజీ, పడాల ఈశ్వరరావు, పోంద్రు బాలనాగు, కూటమి నేతలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బండారు కృషితో కొత్తపేటకు రూ.13.85 కోట్ల ఎమ్జీఎన్ఆర్జీఈఎస్ నిధులు



**రావులపాలెం పెన్ పవర్ ఫిబ్రవరి4:**కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కృషితో కొత్తపేట నియోజకవర్గానికి ఎమ్జీఎన్ఆర్జీఈఎస్ నిధులు మంజూరయ్యాయి. నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో 54 అభివృద్ధి పనులకుగాను మొత్తం రూ.13.85 కోట్ల నిధులు కేటాయించినట్లు ఆయన బుధవారం తెలిపారు. నిధులు మంజూరుపై ఆయన హర్షం వ్యక్తం చేశారు.

వివరాల ప్రకారం ఆత్రేయపురం మండలానికి రూ.3.15 కోట్లు, రావులపాలెం మండలానికి రూ.3.60 కోట్లు, కొత్తపేట మండలానికి రూ.3.22 కోట్లు, ఆలమూరు మండలానికి రూ.3.88 కోట్లు మంజూరయ్యాయని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారని ఆయన తెలిపారు. నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పంచాయతీరాజ్ శాఖ మంత్రి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లకు ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.


## 7వ తేదీ శనివారం నుంచి చింతలూరు వెంకన్న తృతీయ వార్షిక పాంచాహ్నిక బ్రహ్మోత్సవాలు



- దర్శనానికి వచ్చిన భక్తులందరికీ అన్న ప్రసాద వితరణ
- వైభవోపేతంగా వాహన సేవలు

**ఆలమూరు, పెన్ పవర్, ఫిబ్రవరి 04;**చింతలూరు ఉత్తర ముఖ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో మాఘ మాసం సందర్భంగా తృతీయ పాంచాహ్నిక బ్రహ్మోత్సవాలు వైఖానస ఆగమోక్తంగా ఈ నెల 7వ తేదీ శనివారం నుంచి 11వ తేదీ బుధవారం వరకు వైభవోపేతంగా జరగనున్నాయని గోపరంధామం గోశాల అన్నదానం ట్రస్ట్ ఫౌండర్ ట్రస్టీ అల్లంరాజు శివకుమార భరణి, బ్రహ్మోత్సవ భక్త బృందం తెలియజేశారు. బుధవారం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ గత రెండు బ్రహ్మోత్సవాలు దాతలు, భక్తులు, గ్రామస్తుల సహకారంతో అంగరంగ వైభవంగా జరిగాయని, ఈ తృతీయ పాంచాహ్నిక బ్రహ్మోత్సవాలు సైతం దిగ్విజయంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఐదు రోజులపాటు స్వామివారికి విశేష అర్చనలు తోమాల సేవ, వసంతోత్సవం, అధ్యయనోత్సవ,గంధోత్సవం, శ్రద్ధోత్సవం మొదలైన ఉత్సవాలు, సుదర్శన యాగం,అష్టలక్ష్మి యాగం,ఆయుష్ హోమం మొదలైన హోమాలు జరుగుతాయని తెలిపారు. బ్రహ్మోత్సవాల్లో మొదటి రోజైన ఏడవ తేదీ శనివారం స్వామివారు శేష వాహనంపై ఊరేగుతారని, 8వ తేదీ గరుడ వాహన సేవ, తిరుప్పావడ సేవ జరపనున్నట్లు తెలిపారు. 9వ తేదీ సోమవారం గజవాహన సేవ పదవ తేదీ మంగళవారం హనుమద్ వాహన సేవ 11వ తేదీ బుధవారం కల్పవృక్ష ముత్యాల పందిరి వాహన సేవ జరగనున్నాయన్నారు. బ్రహ్మోత్సవాల నిర్వహణకు విరాళాలు అందించిన, అందిస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని వారంతా పిలుపునిచ్చారు.కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు పెదపూడి సత్యనారాయణాచార్యులు, వై సత్యనారాయణ, బొబ్బా కృష్ణ, గన్ని సూరిబాబు, ద్విభాష్యం కాశీవిశ్వనాధశర్మ, వెల్ల సత్యనారాయణ,నామాల రామకృష్ణ, వాసంశెట్టి నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## రాజపుడిలో వైసీపీ గ్రామ, అనుబంధ కమిటీల డిజిటలైజేషన్



**జగ్గంపేట, పెన్ పవర్, ఫిబ్రవరి 4:** మండలంలో రాజపూడి గ్రామంలో గ్రామ అబ్జర్వర్ కరుటూరు వీర్రాజు ఆధ్వర్యంలో గ్రామ, అనుబంధ కమిటీల డిజిటలైజేషన్ ప్రక్రియ ప్రారంభమైంది. మాజీ మంత్రి, జగంపేట నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోట నరసింహం, విద్యార్థి విభాగం జోన్ 2 వర్కింగ్ ప్రెసిడెంట్ తోట శ్రీరాంజీ ఆదేశాల మేరకు డిజిటలైజేషన్ ప్రక్రియ వేగవంతంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రావుల గణేష్ రాజా, రాజపూడి గ్రామ అధ్యక్షుడు కూనిశెట్టి శ్రీను, పినిశెట్టి లోవరాజు, నంగన నాని, దనిశెట్టి వరప్రసాద్, కునిశెట్టి నాగలక్ష్మి, తాండ్రంకి అర్జున్, నంగన వీర్రాజు, చల్లా వెంకన్న, బత్తుల నూకరాజు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రికి పటిష్ట బందోబస్తు..



- సైబర్ నేరాలపై ప్రత్యేక నిఘా
- కోనసీమ జిల్లా పర్యటనలో
- ఐజీ అశోక్ కుమార్ హెచ్చరిక

**అమలాపురం/అంబాజీపేట, పెన్ పవర్, ఫిబ్రవరి 4:**కోనసీమ జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా పోలీసులు పనిచేస్తున్నారని, సోషల్ మీడియా వేదికగా అశాంతి రేకెత్తించే ప్రయత్నం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఐజీ అశోక్ కుమార్ హెచ్చరించారు. ఆయన జిల్లా పర్యటనలో భాగంగా అయినవిల్లి, అమలాపురం పోలీస్ స్టేషన్‌లను తనిఖీ చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ పలు కీలక విషయాలను వెల్లడించారు.

?సమస్య చిన్నగా ఉన్నప్పుడే పరిష్కారం చేసుకోవాలన్నారు.

ప్రజల సమస్యలు పెద్దవి కాకముందే వాటిని క్షేత్రస్థాయిలోనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామని ఐజీ తెలిపారు. కోనసీమ సున్నితమైన ప్రాంతం కావడంతో జిల్లాలో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ కొనసాగిస్తున్నామన్నారు.

జిల్లాలో ఆవేశాలు రెచ్చగొట్టేలా సోషల్ మీడియాలో పోస్టులు పెడితే ఉపేక్షించేది లేదని ఐజీ స్పష్టం చేశారు. గ్రూప్ అడ్మిన్‌లకు ఇప్పటికే నిబంధనలు తెలియజేశామని, పాత వీడియోలను షేర్ చేసి కొత్తగా సమస్యలు సృష్టిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. సోషల్ మీడియాను నిరంతరం ప్రత్యేక బృందాలు పర్యవేక్షిస్తు న్నాయని తెలిపారు.

రానున్న మహాశివరాత్రి ఉత్సవాలను ప్రజలు ప్రశాంతంగా జరుపుకునేలా అన్ని రకాల భద్రతా చర్యలు చేపట్టామన్నారు. అంతర్వేది సహా ఇతర ప్రముఖ పుణ్యక్షేత్రాల వద్ద భద్రత విషయంలో జిల్లా ఎస్పీ రాహుల్ మీనా తీసుకుంటున్న ప్రత్యేక చర్యలను ఐజీ అభినందించారు.

జిల్లాలో పేకాట, కోడిపందేల వంటి అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకు డ్రోన్ కెమెరాలను వినియోగిస్తున్నట్లు ఐజీ వెల్లడించారు. హై ప్రైయారిటీ కేసుల్లో దర్యాప్తును వేగవంతం చేసి, నిందితులకు త్వరితగతిన శిక్ష పడేలా చూస్తున్నామని చెప్పారు. సైబర్ నేరగాళ్ళు సీనియర్ సిటిజన్లను లక్ష్యంగా చేసుకుని మోసాలకు పాల్పడు తున్నారని, దీనిపై ప్రత్యేక టీమ్‌లను ఏర్పాటు చేశామని తెలిపారు. బ్యాంక్ మేనేజర్ లు కూడా అనుమానాస్పద లావాదేవీల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే ఖాతాదారులతో మాట్లాడి క్రాస్ చెక్ చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ రాహుల్ మీనా, అమలాపురం డి ఎస్పీ టి. ఎస్.ఆర్.కె. ప్రసాద్, సీఐ లు ప్రశాంత్ కుమార్, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## వాడపల్లి వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఇంటెలిజెన్స్ ఎస్పి కె.ఎన్. రావు





**ఆత్రేయపురం పెన్ పవర్ ఫిబ్రవరి 4:**కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని రాజమండ్రి ఇంటెలిజెన్స్ ఎస్పి కె.ఎన్. రావు బుధవారం కుటుంబ సభ్యులతో కలిసి స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు ఆలయ అధికారులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. అనంతరం స్వామి వారిని భక్తి శ్రద్ధలతో దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. దర్శనానంతరం ఆలయంలో నిర్వహించిన శ్రీ స్వామి వారి అన్నప్రసాదాన్ని ఎస్పి కె.ఎన్. రావు కుటుంబ సభ్యులతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు స్వామి వారి ప్రసాదాన్ని అందజేసి ఆశీర్వాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెనాలి సత్యనారాయణ చౌదరి గట్టం మాణిక్యాలరావు , చప్పిడి సత్యనారాయణ తదితర ప్రముఖులు పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది.

# స్పైరులీనా నాచు తయారీ యూ నిట్ ను పరిశీలించిన





జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్

**అమలాపురం/పి గన్నవరం, పెన్ పవర్, ఫిబ్రవరి 4:** స్పైరులీనా ఉత్పత్తులను ప్రపంచ ఆరోగ్య సంస్థ అత్యంత పోషకమైన ఆహారంలో ఒకటిగా గుర్తించిందని జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక మండల పరిధిలోని మానేపల్లి గ్రామంలో స్పైరులీనా నాచు తయారీ యూ నిట్ను ఆయన పరిశీలించారు. స్పైరులీనా తయారీ విధానాలపై యూనిట్ నిర్వాహకులు బోళ్ళ కేశవ సత్య శ్రీనివాస్ ను అడిగి తెలుసుకున్నారు. నిర్వాహకుడు శ్రీనివాస్ బీటెక్ చదివి సాఫ్ట్వేర్ ఉద్యోగం మార్గం కాదని విరక్తిచెంది ఆ కొలువును వదిలేశారన్నారు. అందరి కంటే భిన్నంగా ఉండాలని. వినూత్నంగా ఆలోచన చేసి నాచు ఉత్పత్తి యూనిట్ నెలకొల్పారన్నారు. ప్రస్తు తం యూనిట్ ఆరంభంలో ఉన్నా మున్ముందు చక్కటి డిమాండ్ ఉంటుందనే దీమాతో ఉన్నారన్నారు. స్వగ్రామంలో ఎవరూ పెట్టని ఏదైనా వ్యాపకం పెట్టి దానిద్వారా ఉపాధికి బాట వేసుకోవాలని నిర్ణయిశీచుకొని స్పైరులీనా అనే నాచును ఉత్పత్తి చేసే యూనిట్ నెలకొల్పారన్నారు. ఎక్కువగా ఆక్వా రంగంలో చేపలు, రొయ్యల చెరువుల్లో వాడే మేతలో దీనిని కలిపి వేయడం ద్వారా వాటి ఉత్పత్తి బాగా పెరుగు తుందన్నారు. రెండు ట్యాంకులతో పాటు పిల్టర్ యూనిట్లు నెలకొల్పేందుకు రూ.10 లక్షలు పెట్టుబడి పెట్టారన్నారు. ఒక్కో ట్యాంకులో రోజుకు నాలు గు నుంచి అయిదు కిలోల కళ్లు ఉప్పు, 10 కిలోల సోడియం బైకార్బొ నేట్ కలిపి దాని ద్వారా నాచు ఉత్పత్తి చేస్తున్నారన్నారు. ఉష్ణోగ్రత 30 డిగ్రీలు ఉంటే బాగా ఉత్పత్తి అవుతుందన్నారు. రోజుకు 80 కిలోల తడి నాచు ఉత్పత్తి అవు తుందన్నారు. దీనిని ఆక్వాసాగు చేసే రైతులకు కిలో రూ. 100 చొప్పున విక్రయిస్తు న్నాడన్నారు. తడినాచును ఎండ బెడితే పొడినాచు తయారవుశీ దన్నారు పది కిలోల తడినాచుకు. కిలో పొడినాచు తయారవుతుం దన్నారు. పొడినాచు కిలో రూ.800 చొప్పున విక్ర యిస్తున్నారన్నారు. స్పైరులీనా నాచుకు రోగని రోధకశక్తి ఎక్కువగా ఉంటుందన్నారు. నిర్వాహకులు శ్రీనివాస్ మాట్లాడుతూ స్పైరులీనా అత్యధిక పోషక విలువలు కలిగిన నీలి-ఆకుపచ్చ పదార్థమని దీనిని సూపర్ ఫుడ్ అని పిలుస్తారన్నారు. ప్రోటీన్లు, విటమిన్లు, ఐరన్ యాంటీ ఆక్సిడెంట్లకు అ అద్భుతమైనది రోగనిరోధక శక్తిని పెంచడం, అలసటను తగ్గించడం, కొలెస్ట్రాల్ను నియంత్రిం చడం శక్తిని అందించడం లో సహాయ పడుతుందన్నారు. స్పైరులీనా 60 శాతం ప్రోటీ న్ను కలిగి ఉందని, రోగనిరోధకశక్తి తెల్ల రక్త కణాల ఉత్పత్తిని పెంచి వైరస్లు, బ్యాక్టీరియాతో పోరాడు తుందన్నారు. గుండె ఆరోగ్యం, చెడు కొలెస్ట్రాల్ తగ్గించి మంచి కొలెస్ట్రాల్ ను పెంచడంలో సహాయ పడుతుందన్నారు. యాంటీ ఆక్సిడెంట్ యాంటీ ఇన్ఫమేటరీ శరీరంలో వాపును తగ్గించి, కణాలను దెబ్బతినకుండా రక్షిస్తుందన్నారు.. అలసటను తగ్గించి, శారీరక సామర్థ్యాన్ని పెంచుతుందన్నారు. అధిక ఐరన్ కంటెంట్ కారణంగా, ఇది రక్తహీనతను తగ్గించడంలో సహాయ పడుతుందన్నారు పాల ఉత్పత్తి నాణ్యతపై ప్రభావం పశువులు ఆరోగ్యంగా ఉంటే పాలలో కొవ్వుశాతం, నాణ్యత మెరుగవు తుందన్నారు. రొయ్యలు చేపల చెరువుల్లో ఈ ఉత్పత్తులను మేతగా వేయడం ద్వారా వ్యాధు లకు స్వస్తి పలుకుతూ పది రోజులు ముందుగానే మంచి దిగుబడిని ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పితాని నరసింహారావు గ్రామ పెద్దలు గ్రామ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

02
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
శుభాకాంక్షలు యాడ్స్
కేవలం
యాడ్ 300/-
'పోస్టుకార్డు సైజు '
'పో. 12 సెం.మీ, వె.16 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## అంబేద్కర్ గురుకుల పాఠశాల ఆకస్మిక తనిఖీ





**నాణ్యమైన విద్య, వసతులు కల్పించాలి**
**-జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్**

**అమలాపురం/అంబాజీపేట, పెన్ పవర్, ఫిబ్రవరి 4:** విద్యార్థుల సౌకర్యాలు, చదువు నాణ్యత మరియు వసతి సదుపాయాలకు ప్రాధాన్యత

ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమా ర్ సిబ్బందిని ఆదేశించారు. బుధవారం మండల పరిధిలోని నరేంద్రపురం అంబేద్కర్ గురుకుల పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు కల్పి స్తున్న సదుపాయాలు డార్మెటరీ ,వంటగది, టాయిలెట్లు ,స్టోర్ రూమ్, దోమలు నెట్ వినియోగాల ను పరిశీలించి సమస్యలను గూర్చి అడిగి తెలు సుకున్నారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాల పరిసరాల పరిశుభ్రత, పిచ్చి మొక్కలు తొలగింపు, వంట సరుకులు, కూరగాయలు, ఆయిల్, పప్పు, బియ్యం నాణ్యతలను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి బోధనా విధానాలు, ఉపాధ్యాయుల పనితీరును తెలు సుకున్నారు. ప్రిన్సిపాల్కు తాజా సరుకులతో వంట వండి, తాజాగా వడ్డించాలని ఆదేశించారు. పాఠశాల ఆవరణం పరిశుభ్రంగా ఉంచాలనీ పిచ్చి మొక్కలు తొలగించాలన్నారు. గుణాత్మక మైన విద్యాబోధన ద్వారా నాణ్యమైన విద్యను అభ్యసింప జేయాలని ఆదేశించారు. పాఠశాల సిద్ధత, విద్యార్థుల సౌకర్యాల్లో పొరపాట్లు లేకుండా చూడాలన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాలు సూచనలు తప్పక పాటించాలని ఆదేశించారు. గురుకుల పాఠశాలలో విద్యార్థుల భోజనం, బోధనా ప్రక్రియ, పరిశుభ్రత మరియు సౌకర్యాలను తనిఖీ నిర్వహించిన పిదప విద్యార్థులతో మాట్లాడి వారి ఆకాంక్షలు, తరగతి గదిలో నేర్చుకున్న పాఠ్యాంశాలపై ఏమాత్రం అవగాహన కలిగి ఉన్నదని ప్రశ్నించి తెలుసుకున్నారు సమస్యలు తెలుసుకుని అధికారులకు సూచనలు జారీ చేశారు. ఏవైనా లోపాలను వెంటనే సరిచేయాలని మండల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. భవిష్యత్తు అభివృద్ధి కోసం ఉపాధ్యాయులు, సిబ్బంది సూచనలు తప్పక పాటిం చాలన్నారు. గురుకుల పాఠశాలలో నాణ్యమైన విద్య, వసతులు అందేలా చూడటానికి కట్టుబడి ఉండాలన్నారు. విద్యార్థుల అనారోగ్య పరిస్థితులలో వైద్యులను సంప్రదించి నాణ్యమైన వైద్య సేవలను అందించడం తోపాటు అత్యవసర సందర్భాలలో ఐసిఐసిఐ లాంబార్డ్ ఇన్సూరెన్స్ సేవలను అందించాలన్నారు.

## కోనసీమ శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనానికి వేలాదిగా భక్తులు





- 0.842 గ్రాముల వెండి కలశం స్వామి వారికి సమర్పణ
- నిత్య అన్నప్రసాదానికి రూ.1,01,116 విరాళం

**ఆత్రేయపురం పెన్ పవర్ ఫిబ్రవరి4:** కోనసీమ శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనానికి తెలుగు రాష్ట్రాల నలుమూలల నుంచి వేలాదిగా భక్తులు తరలివచ్చారు. స్వామివారి నిలువెత్తు దర్శనానికి భారీ సంఖ్యలో భక్తులు హాజరై భక్తి శ్రద్ధలతో దర్శించుకున్నారు. బుధవారం దర్శనానికి వచ్చిన భక్తులు కూడా ముందుగానే స్వామి వారిని దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడుతూ ఆధ్యాత్మిక వాతావరణంతో విరాజిల్లింది.

ఈ సందర్భంగా భీమవరం పట్టణానికి చెందిన కీర్తిశేషులు గొట్టుముక్కల అప్పలరాజు లక్ష్మీకాంతం , అలాగే కదిరాజు సూర్యనారాయణ రాజు సూర్యకాంతం జ్ఞాపకార్థంగా వారి కుటుంబ సభ్యులు శ్రీ స్వామి వారికి ప్రత్యేక సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 0.842 గ్రాముల వెండి కలశాన్ని భక్తి శ్రద్ధలతో స్వామి వారికి సమర్పించారు.

అదేవిధంగా రాజమండ్రి శ్యామల నగర్కు చెందిన చేదేళ్ల వెంకట సత్య రామమోహన్ రావు, కాశీ అన్నపూర్ణ దంపతులు తమ కుటుంబ సభ్యులతో కలిసి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి నిత్య అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి రూ. 1,01,116/- నగదు విరాళంగా సమర్పించారు.

ఈ సందర్భంగా అర్చకులు వేద ఆశీర్వచనం నిర్వహించగా, ఆలయ ఉప కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు దాత కుటుంబ సభ్యులకు స్వామి వారి చిత్రపటాన్ని అందజేశారు.

## ర్యాలి గ్రామ శివారులో అక్రమ కోడిపందాలు ఆడుతున్న వ్యక్తుల అరెస్టు

- 15,000 నగదు స్వాధీనం
- నాలుగు కోడిపుంజులు సీజ్



**ఆత్రేయపురం పెన్ పవర్ ఫిబ్రవరి 4 :** ఆత్రేయపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని ర్యాలి గ్రామ శివారులో మైనర్ సత్తిబాబు గారు మకం వద్ద కోడిపందాలు జరుగుతున్నాయనే నమ్మదగిన సమాచారంతో పోలీసులు దాడులు నిర్వహించారు. ఎస్సై ఎస్. రాము నేతృత్వంలో పోలీసులు అక్కడికి చేరుకుని తనిఖీలు చేపట్టగా, కోడిపందాలు ఆడుతున్న 12 మందిని పట్టుకున్నారు.

ఈ దాడుల్లో వారి వద్ద నుంచి రూ. 15,000 నగదు తో పాటు నాలుగు కోడిపుంజులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిషేధిత కోడిపందాలు నిర్వహించడం చట్టవిరుద్ధమని పోలీసులు పేర్కొని, ఇటువంటి కార్యకలాపాలపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఈ ఘటనపై సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసిన ఎస్సై ఎస్. రాము, పట్టుబడిన వ్యక్తులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గ్రామాల్లో అసాంఘిక

కార్యకలాపాలకు తావివ్వకుండా నిరంతరం నిఘా కొనసాగిస్తామని పోలీసులు స్పష్టం చేశారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి లక్ష్యం.



**రౌతులపూడి పెన్ పవర్ ఫిబ్రవరి 4 .** రెవిన్యూ పరంగా రైతాంగం ఎదుర్కొన్న సమస్యలను పరిష్కరించడానికి, వైసిపి పాలనలో జరిగిన అవకతవకలను సరిచేయడానికి కూటమి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందని ప్రతిపాడు శాసనసభ్యురాలు సత్యప్రభ రాజా అన్నారు. స్థానిక గ్రామంలో మంగళవారం రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన రెవిన్యూ గ్రామసభలు, ఆర్ వెంకటాపురం, రామకృష్ణాపురం రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులతో సత్య ప్రభ రాజా పాల్గొని, రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలను అందజేశారు.అనంతరం ఆమె మాట్లాడుతూ వైసిపి పాలనలో చేసిన తప్పులతో రెవెన్యూ పరమైన లక్షలాది సమస్యలు వెలుగులోకి రావడం జరిగిందన్నారు. ప్రధాని మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తోందన్నారు. వైసీపీ పాలన వల్ల ప్రధానంగా రెవెన్యూ సమస్యలు అయితే చాలా సంక్లిష్టంగా మారాయని ఆమె అన్నారు. సామాన్య ప్రజల రెవెన్యూ రికార్డులు అన్నీ తారు మారు అయిపోయి నేటికీ అనేక రకాల ఇబ్బందులు వెలుగులోకి వస్తున్నాయన్నారు. గత ప్రభుత్వం పాస్ బుక్ ల పంపిణీ పేరుతో, సర్వేల పేరుతో అనేక అవకతవకలు చేసిందన్నారు. ప్రజలకు తాత ముత్తాతల నుంచి వస్తున్న ఆస్తులపై హక్కును కాలదన్నేలా, రాజముద్రతో ఇవ్వవలసిన పట్టాదారు పాస్ పుస్తకాలను, ప్రజల కష్టార్జితాన్ని తన సొంత ఫోటోలతో, తన పార్టీ రంగులద్ది తప్పుల తడకలతో జగన్ ఏదో తన సొంత ఆస్తులు ఇచ్చినట్లు ప్రజలకు ఇచ్చారని ఆమె ఈ సందర్భంగా విమర్శించారు. వాటిలో కూడా అనేక తప్పులు దొర్లాయని అన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## గొల్లపాలెంలో 18 ఆంధ్ర బెటాలియన్ ఎన్ సి సి'ఎ' సర్టిఫికెట్ ప్రాక్టికల్ పరీక్షలు





**కాజులూరు, పెన్ పవర్, ఫిబ్రవరి 4:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గొల్లపాలెంలో 18 ఆంధ్ర బెటాలియన్ ఆధ్వర్యంలో ఎన్ సీ సీ 'ఎ' సర్టిఫికెట్ ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించినట్లు అసోసియేట్ ఎన్ సీసీ ఆఫీసర్ జి. సునీల్ కుమార్ తెలిపారు. ఈ ప్రాక్టికల్ పరీక్షల్లో గొల్లపాలెం పాఠశాల నుంచి 26 మంది, వేళంగి హైస్కూల్ నుంచి 36 మంది క్యాడెట్లు పాల్గొన్నారు. బెటా లియన్ తరఫున సుబేదార్ చైన్ సింగ్ ఈ పరీక్షలను నిర్వహించారు.డ్రిల్ టెస్ట్, వెపన్ ట్రైనింగ్, మ్యాప్ రీడింగ్, ఎఫ్‌సీ--బీసీ అంశాల్లో ఎన్ సి సి క్యాడెట్లకు ప్రాక్టికల్స్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సుశీలా మణి,వేళంగి ఎన్ సి సి ఆఫీసర్ రాంప్రసాద్, ఉపాధ్యాయులు గంగరాజు, ఇమ్మనేయల్ రాజ్, ప్రసాద్, శ్రీను బాబు, ప్రమీల, ధనలక్ష్మి, అరుణ రమ్యా దేవి తదితరులు పాల్గొన్నారు.

# రామచంద్రపురం నియోజకవర్గంలో విద్యుత్ విప్లవం

- రూ.5 కోట్లతో ద్రాక్షారామంలో 33/11 కేవీ సబ్‌స్టేషన్, అభివృద్ధి పనులు
- ప్రారంభించిన మంత్రి సుభాష్
- 15 గ్రామాలకు తీరనున్న లో--వోల్టేజ్ సమస్యలు



**ద్రాక్షారామం/రామచంద్రపురం, పెన్ పవర్, ఫిబ్రవరి 4:** వేసవిలో విద్యుత్ లో--వోల్టేజ్ సమస్యలతో సతమతమయ్యే గ్రామాలకు శాశ్వత పరిష్కారం చూపినట్లు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు. ద్రాక్షారామ గ్రామపంచాయతీ పరిధిలోని లేఔట్--4లో ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఆధ్వర్యంలో రూ.3.05 కోట్లతో నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌తో పాటు రూ.2 కోట్లతో చేపట్టిన విద్యుత్ ఆధునీకరణ పనులను బుధవారం ఆయన ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంతో ఏళ్ల తరబడి 15 గ్రామాల్లో కొనసాగుతున్న లో--వోల్టేజ్ సమస్యకు పూర్తిస్థాయి పరిష్కారం లభించిందని పేర్కొన్నారు. రామచంద్ర పురం రూరల్ మండల అధ్యక్షులు కొత్తపల్లి శ్రీనుబాబు అధ్యక్షతన జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ,ఈ నూతన సబ్‌స్టేషన్ ద్వారా ద్రాక్షారామంతో పాటు వెలంపాలెం,జగన్నాయకులపాలెం, ఆదివారపు పేట,వెల్ల,వెల్లసావరం, ఏరుపల్లి, గొల్లలచెరువు,వాటర్ వర్క్స్, కందులపాలెం,హసన్‌బాద్,ఉండూరు, భీమక్రోసుపాలెం,తోటపేట,అన్నాయిపేట,వేగాయమ్మపేట, వెంకటాయపాలెం గ్రామాలకు శాశ్వతంగా విద్యుత్ సమస్యలు తొలగిపోతాయని చెప్పారు.అగ్రికల్చరల్ సర్వీసులకు 9 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా అందుతుందని, గృహాలు, వ్యవసాయం, వాణిజ్యం, పరిశ్రమలకు ఈ సబ్‌స్టేషన్ ఎంతో ఉపయోగకరమని తెలిపారు. గ్రామీణాభివృద్ధికి విద్యుత్ మౌలిక వసతులు కీలకమన్నారు.ద్రాక్షారామ సెక్షన్ పరిధిలో విద్యుత్ పోల్స్ ఎత్తు పెంపు, కొత్తగా 19 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు, పాడైన పోల్స్ స్థానంలో కొత్తవి, షార్ట్ డీటీఆర్‌ల మార్పు, కండక్టర్లు, ఎల్‌టీ ఏబీ కేబుల్స్ ఏర్పాటు వంటి పనులను రూ.2.01 కోట్లతో పూర్తిచేశామని చెప్పారు. మొత్తంగా రూ.5 కోట్ల వ్యయంతో విద్యుత్ సంస్కరణలు చేపట్టినట్లు వివరించారు.డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాకు మంజూరైన 8 సబ్‌స్టేషన్లలో మొదటిది ఇక్కడే ప్రారంభించినట్లు మంత్రి తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రజాసంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోందని, విద్యుత్ ధరలను తగ్గించే దిశగా చర్యలు తీసుకుంటోందన్నారు.అదే సమయంలో గత వైసీపీ ప్రభుత్వం ట్రూ--అప్ పేరుతో పలుమార్లు ధరలు పెంచి ప్రజలపై భారం మోపిందని విమర్శించారు.గత 19 నెలల్లో రాష్ట్రానికి భారీ పెట్టుబడులు రానున్నాయని, వాటి ద్వారా లక్షలాది ఉద్యోగాలుకల్పించగలమన్నారు.విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ బి. రాజేశ్వరి మాట్లాడుతూ మంత్రి సుభాష్ చొరవతో వేసవి ముందే సబ్‌స్టేషన్ ప్రారంభించడం ఆనంద కరమన్నారు. పీఎం సూర్యఘర్ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.జనసేన ఇన్‌చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, ద్రాక్షారామం సర్పంచ్ కొత్తపల్లి అరుణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చొరవతో నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులు జరిగాయని చెప్పారు.ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ సీనియర్ నాయకులు చింతపల్లి వీరభద్రరావు, రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ పెంకె అన్నపూర్ణ, బీసీ సెల్ రాష్ట్ర నాయకులు పెంకె సాంబశివరావు, కే.గంగవరం మండల అధ్యక్షులు మేడిశెట్టి రవికుమార్,కాజులూరు మండల అధ్యక్షులు చవ్వాకుల నారాయణమూర్తి, పీఏసీఎస్ చైర్మన్ ముప్ప నపల్లి గణేష్, ఏకే టి. కృష్ణ, బొండా వెంకన్న, బుచ్చిరాజు, రామచంద్ర పురం రూరల్ మండల టీడీపీ అధ్యక్షులు కొత్తపల్లి శ్రీనుబాబు, ద్రాక్షారామం సర్పంచ్ కొత్తపల్లి అరుణ, విద్యుత్ శాఖ ఈఈ కే. రత్నాలు రావు, ఈఈ (టెక్నికల్) విజయానంద్, ఏఈ వెంకటరమణ, పలువురు అధికారులు, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరికీ రక్షిత తాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం -ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ





**అంబాజీపేట, పెన్ పవర్, ఫిబ్రవరి 4:** ప్రతి ఒక్కరికీ రక్షిత తాగునీరు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆదిశగా పాలన జరుగుతుందని పి. గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అన్నారు. తొండవరం గ్రామంలో 60 వేల లీటర్ల సామర్థ్యంతో నిర్మించే తాగునీటి ట్యాంకు పి.గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు గిడ్డి సత్యనారాయణ భూమి పూజ చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటికి తాగునీరు అందించే ప్రాజెక్టులో భాగంగా, సుమారు రూ. 1650 కోట్ల రూపాయల వ్యయంతో వాటర్ గ్రిడ్‌తో పాటు తాగునీటి మౌలిక సదుపాయాలు నిర్మించ బడుతున్నాయని తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా గ్రామ ప్రజలకు శుద్ధమైన తాగునీరు నిరంతరం అందుబాటులోకి రానుందని పేర్కొన్నారు. అలాగే, గోదావరి జిల్లా పరిధిలో ఎక్కడా తాగునీటి సమస్యలు లేకుండా ప్రతి ఒక్కరికీ రక్షిత తాగునీరు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, మంత్రి వర్యులు నారా లోకేష్ ల సహకారంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని ఆయన అన్నారు.

ఈ సందర్భంగా తొండవరం గ్రామ ప్రజలు, పాత తాగునీటి ట్యాంకుకు అవసరమైన సరైన బిట్లు లేక తాము ఇబ్బందులు పడుతున్నామని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి, వెంటనే ఎంపీడీవో, ఎంపీటీవో లతో మాట్లాడి, పాత వాటర్ ట్యాంకు మరమ్మతులకు తక్షణమే నిధులు మంజూరు చేయాలని ఆదేశించారు. ఎమ్మెల్యే ను ఘనంగా సత్కరించారు. అనంతరం, సమీపంలో ఉన్న అంగన్వాడి భవనంలో పాఠశాల పిల్లలకు ఎమ్మెల్యే చేతుల మీదుగా బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నీటిపారుదల శా డైరెక్టర్ శిరిగినీడి వెంకటేశ్వరరావు, ఎమ్.పి.పి. దొమ్మేటి వెంకటేశ్వరరావు, గ్రామ సర్పంచి పేరాబత్తుల దొరబాబు, ఆర్ డబ్ల్యూ ఎస్ డిఈ. పి. రవీంద్రబాబు, మెగా ఇంజనీరింగ్ ప్రాజెక్టు మేనేజర్ భరత్, జేఈ జి. జయశ్రీ, ఎం.పిటిసి వాకపల్లి దొరబాబు, దాసరి వీర వెంకట సత్యనారాయణ, సొసైటీ చైర్మన్ అరిగెల సూరిబాబు, మైపాల తాతాజీ, నాగాబత్తుల సుబ్బారావు, దొమ్మేటి సాయికృష్ణ, పేరాబత్తుల పెద సుబ్బరాజు, పితాని కేశవ, పేరాబత్తుల రాజు, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడికి జేఎన్టీయూకెలో స్వాగతం పలికిన ఎమ్మెల్యే వనమాడి



**కాకినాడ పెన్ పవర్, ఫిబ్రవరి 4:** కాకినాడ పర్యటనకు విచ్చేసిన స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ చైర్మన్ అనిమిని రవి నాయుడు గారికి జెఎన్టీయూ--కాకినాడలో కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు ఘనంగా స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, వనమాడి మోహన్ వర్మ, బచ్చు శేఖర్, తుమ్మల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## డి.పోలవరంలో రేషన్ షాపు ఆకస్మిక తనిఖీ

-జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్



**కాకినాడ/తుని, పెన్ పవర్, ఫిబ్రవరి 4:** జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ బుధవారం తుని మండలం డి.పోలవరం గ్రామంలోని 21వ నెంబర్ చింతల జానకీ దేవి రేషన్ షాపును ఆకస్మికంగా తనిఖీ చేశారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రజలకు రేషన్ సరుకులు పంపిణీ జరుగుతున్నాయా లేదా అన్నది పరిశీలించి, బియ్యం సహా ఇతర నిత్యావసర సరుకుల నిల్వలు, నాణ్యతపై వివరాలు ఆరా తీశారు.

ప్రభుత్వ నిబంధనలను కచ్చితంగా అమలు చేస్తూ ప్రజలకు సకాలంలో నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలని ఆయన సూచించారు.

## రీ--సర్వే తప్పుల సవరణతో రైతులకు నూతన పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ



**తుని/కాకినాడ, పెన్ పవర్, ఫిబ్రవరి 04:** గతంలో జరిగిన రీ--సర్వేలో చోటుచేసుకున్న తప్పులను సరిచేసి రాష్ట్ర ప్రభుత్వం రాజముద్రతో కూడిన నూతన పట్టాదారు పాస్‌పుస్తకాలను రైతులకు పంపిణీ చేస్తోందని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ తెలిపారు. తుని మండలం అటికివానిపాలెం గ్రామంలో నిర్వహించిన పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి ఆయన స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ముఖ్య అతిథిగా హాజరై రైతులకు నూతన పాస్‌పుస్తకాలను అందజేశారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ భూమి యాజమాన్య హక్కులకు సంబంధించి రైతుల్లో ఉన్న సందేహాలను తొలగించడమే లక్ష్యంగా ప్రభుత్వం నూతన పట్టాదారు పాస్‌పుస్తకాల రూపకల్పనకు శ్రీకారం చుట్టిందన్నారు. ప్రభుత్వ రాజముద్రతో కూడిన ఈ కొత్త పాస్‌పుస్తకాలు రైతులకు అందజేయడం జరుగుతుందన్నారు.

రైతుల నుంచి ఈ--కేవైసీ ప్రక్రియ పూర్తి చేసి ఎలాంటి తప్పులు లేవని నిర్ధారించుకున్న తరువాతే పాస్‌పుస్తకాలను ముద్రణకు పంపించామని తెలిపారు.తుని మండలం అటికివానిపాలెం గ్రామంలో 310 రైతు ఖాతాలకు సంబంధించిన పట్టాదారు పాస్‌పుస్తకాలు మంజూ రయ్యాయని చెప్పారు.గతంలో రీ--సర్వే సమయంలో లేదా రైతుల వివరాల్లో చోటుచేసుకున్న పొరపాట్లను సరిచేసి ప్రభుత్వం ఈ పాస్‌పుస్తకాలను జారీ చేస్తోందని, రైతుల శ్రేయస్సు దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సదుపాయాన్ని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో తుని తహసీల్దార్ జి.వి.ఎస్. ప్రసాద్, ఇతర గ్రామాల రెవెన్యూ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి వాసంశెట్టి సుభాష్ ఔదార్యం



**ముగ్గురికి రూ.20 వేలు ఆర్థిక సహాయం**

**కాజులూరు, పెన్ పవర్, ఫిబ్రవరి 4:** అనారోగ్యం, ఆర్థిక సమస్యలతో ఇబ్బంది పడుతున్న ముగ్గురికి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ బుధవారం రూ.20 వేలు ఆర్థిక సహాయం అందించారు.వివరాల్లోకి వెళితే... రామచంద్రపురం నియోజవర్గం, కాజులూరు మండలం పల్లిపాలెం గ్రామానికి చెందిన అనిశెట్టి శ్రీనివాసరెడ్డి గత కొంతకాలంగా ఊపిరితిత్తుల వ్యాధులతో బాధపడుతున్నారు.ఆయన కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న మంత్రి సుభాష్ రూ.10 వేలు ఆర్థిక సహాయం అందించారు.అదే గ్రామానికి చెందిన మడికి జ్యోతి భర్తను కోల్పోయి ఆర్థిక భారంతో ఇబ్బందులు పడుతోంది. ఈ విషయాన్ని స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న మంత్రి రూ.5 వేలు సహాయం అందించడంతో పాటు, వితంతు పింఛను మంజూరయ్యే వరకు ప్రతినెల రూ.5 వేలు చొప్పున సహాయం చేస్తానని హామీ ఇచ్చారు.అలాగే కె.గంగవరం మండలం అముజూరు గ్రామానికి చెందిన గుడిమెట్ల దేవి భర్త ఉన్నప్పటికీ చెడు వ్యసనాలకు అలవాటు పడి కుటుంబాన్ని నిర్లక్ష్యం చేయడంతో,ముగ్గురు చిన్న పిల్లలతో పేదరికంలో జీవిస్తోంది. దేవికి కూడా రూ.5 వేలు ఆర్థిక సహాయం,పిల్లలకు అవసరమైన మందులు అందించడంతో పాటు ప్రతినెల రూ.5 వేలు చొప్పున సహాయం చేస్తానని మంత్రి భరోసా ఇచ్చారు.మంత్రి సుభాష్ చూపిన మానవత్వం,దయాగుణానికి బాధిత కుటుంబ సభ్యులు,కూటమి పార్టీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన ఇన్‌చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, కాజులూరు మండల టీడీపీ అధ్యక్షులు చవ్వాకుల నారాయణమూర్తి (డాక్టర్ బాబు), పలువురు కూటమి పార్టీ నాయకులు పాల్గొన్నారు.


## ఆదిత్య డిగ్రీ కళాశాలలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం




- పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలి
- దంత వైద్య నిపుణులు డాక్టర్ అడ్డాల

**కాకినాడ, పెన్ పవర్, ఫిబ్రవరి 4 :** స్థానిక ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల్లో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి.ఇ.వి.ఎల్. నాయుడు తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్ నాయుడు మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధి రాకముందే జాగ్రత్తలు తీసుకోవడం ఎంతో అవసరమని అన్నారు. మంచి ఆహారపు అలవాట్లు, క్రమం తప్పని వ్యాయామం ఆరోగ్యానికి మేలు చేస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీ సత్య సూపర్ స్పెషాలిటీ డెంటల్ హాస్పిటల్ వ్యవస్థాపకులు డాక్టర్ అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలని, ఆరోగ్యవంతమైన యువతతోనే ఆరోగ్య భారత నిర్మాణం సాధ్యమవుతుందని తెలిపారు. హానికరమైన అలవాట్లకు దూరంగా ఉండాలని, ముఖ్యంగా సిగరెట్లు, ఖైని, గుట్కా వంటి పొగాకు ఉత్పత్తులను పూర్తిగా మానుకోవాలని సూచించారు. ఒత్తిడిని తగ్గించుకుంటూ ఆరోగ్య కరమైన జీవనశైలిని పాటించాలని అన్నారు. క్యాన్సర్‌ను ముందుగా గుర్తించేందుకు ఉపయోగపడే పరీక్షలు, నివారణకు అందుబాటులో ఉన్న వ్యాక్సిన్ల గురించి విద్యార్థులకు వివరించారు.అనంతరం విద్యార్థులు క్యాన్సర్ అవగాహన పోస్టర్లను ప్రదర్శించారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఈ అంశంపై తోటి యువతకు, ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ఎస్ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి, డైరెక్టర్ డాక్టర్ నాయుడు అభినందించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు టి. తేజేశ్వరరావు, డి. అశ్విని, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## పదవతరగతి విద్యార్థులకు ప్రేరణ కార్యక్రమం



**అంబాజీపేట, పెన్ పవర్, ఫిబ్రవరి 4:** స్థానిక జెడ్పీ పాఠశాల లో చదువుచున్న పదవతరగతి "సి" మరియు "డి" గ్రేడు విద్యార్థులకు మండల స్థాయిలో ప్రేరణ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. డివైఈవో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాంద్రేగుల వెంకటేశ్వరరావు, మోకా ప్రకాష్ ల అధ్యక్షతన జరిగిన ప్రేరణ కార్యక్రమం లో ముఖ్య అతిధిగా జిల్లా కమ్యునిటి మొబవైజేషన్ అధికారి బొరుసు వి.వి. సుబ్రహ్మణ్యం హాజరైనారు. ఈ కార్య క్రమంలో ప్రతి సబ్జెక్టు నందు విషయ నిపుణులచే ఒక్కొక్క సబ్జెక్టులో తక్కువ కాలంలో ఎక్కువ మార్కులు సాధించే విధంగా విద్యార్థులకు బోధన లు చేసారు. సబ్జెక్టు రిఫరీ లుగా సబ్జెక్టు ల వారిగా ఉపాధ్యాయులు విద్యార్థులకు మెళుకువలను బోధించారు. మండలములోని తొమ్మది ఉన్నత పాఠశాలలకు చెందిన సుమారుం 106 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వీరితో పాటు ఉన్నత పాఠశాలల గెజిటెడ్ ప్రధానోపాధ్యా యులు కె. సాయి రామ్. ఏ.ఎల్. వరప్రసాద్, ఉపాధ్యాయులు, మండల వనరుల కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District-533003 Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com

# ఉగాదికి టార్గెట్లు పూర్తి చేయాలి.

**హౌసింగ్ ఈఈ చంద్రశేఖర్.**

**ఆలమూరు, పెన్ పవర్, ఫిబ్రవరి 04;**కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు రాష్ట్రంలో ఐదు లక్షల ఇల్లు నిర్మాణానికి శ్రీకారం చుట్టిందన్నారు.ఇందులో భాగంగా మండలంలోని 18 గ్రామాల్లో ఉగాదికి ఇచ్చిన టార్గెట్ పూర్తి చేయాలని హౌసింగ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె చంద్రశేఖర్ ఆదేశించారు.ఆలమూరు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఏ.రాజు అధ్యక్షతన, ఏఈలు,వర్క్ ఇన్స్పెక్టర్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లతో ఆయన బుధవారం డివిజన్ స్థాయిలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వర్క్ ఇన్స్పెక్టర్ల నుంచి కొత్తపేట డివిజన్ స్థాయిలో జరుగుతున్న ప్రభుత్వ సబ్సిడీ ఇళ్ల నిర్మాణం పురోగతిపై ఆరా తీశారు. కొత్తపేట డివిజన్లో మొత్తం 7 మండలాల్లో 285 మందికి ఉగాది టార్గెట్ ఇల్లు మంజూరైనట్లు తెలిపారు. ఇందులో అర్బన్ బి ఎల్ సి నుంచి 74, గ్రామీణ ప్రాంతాల నుంచి 211, మొత్తం ఉగాది టార్గెట్ 285 గా ఉన్నాయన్నారు. ఇందులో నియోజకవర్గం, మండల కేంద్రాలకు కలిపి 14, ఆలమూరుకు 18, ఆత్రేయపురం కు 42, కొత్తపేటకు 49, రావులపాలెం కు 34, అయినవిల్లి కి 68, అంబాజీపేటకు 28, పి.గన్నవరం కు 46 గా మండల వారీగా ఉన్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మాణాలలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నూరు శాతం ఉగాది టార్గెట్ పూర్తి చేయాలని ఆదేశించారు. విధుల్లో అలసత్వం వహించవద్దని లబ్ధిదారులకు నిత్యం అందుబాటులో ఉండాలని సూచించారు. అసంపూర్తి నిర్మాణాలకు నిధులు మంజూరు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. లబ్ధిదారులను నిత్యం అప్రమత్తం చేస్తూ వారికి తగిన సహకారం అందిస్తూ పనులు పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏ ఈలు డి.శ్రీనివాస్, ఎస్.జేజి బాబు, పి దేవి శంకర్, గణేష్ కుమార్, కె.శ్రీధర్, వర్క్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.




03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పొ. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## పెద్దాపురం సబ్ జైలులో పుస్తక నిక్షిప్త కేంద్రం ప్రారంభం




**పెద్దాపురం, పెన్ పవర్, ఫిబ్రవరి 4 :** ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో, పెద్దాపురం ప్రథమశ్రేణి శాఖా గ్రంథాలయంకు అనుబంధంగా స్థానిక సబ్ జైలులో పుస్తక నిక్షిప్త కేంద్రాన్ని బుధవారం ఘనంగా ప్రారంభించారు. తెలిసీ తెలియక చిన్న చిన్న తప్పులు చేసి జైలు శిక్ష అనుభవిస్తున్న ఖైదీలలో పరివర్తన తీసుకురావడమే ఈ కేంద్రం ప్రధాన లక్ష్యం అని గ్రంథాలయ అధికారి పాలంకి నాగరాజు తెలిపారు. ఖైదీలు తమ సమయాన్ని వృథా చేయకుండా, మంచి పుస్తక పఠనం ద్వారా జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు. ఈ కేంద్రానికి ప్రతీ నెలా 50 పుస్తకాలను అందుబాటులో ఉంచుతామని, పుస్తకాలతో పాటు దినపత్రికలు, వార, మాస పత్రికలు కూడా ఖైదీలకు అందుబాటులో ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ జైల్ సూపరింటెండెంట్ కె. రమణబాబు, డి. కార్తీక్ బాబు, హెడ్ వార్డర్ కె. గంగాధర్, డిప్యూటీ లైబ్రేరియన్ ఇంచార్జ్ కె. కిషోర్, సాయి వెంకట్రావు, సింగం బుల్లియ్య, తదితరులు పాల్గొన్నారు.

## మానసిక వికాసానికి,శారీరక దృఢత్వానికి క్రీడలు దోహదం.



**కిర్లంపూడి, పెన్ పవర్, ఫిబ్రవరి 04:** మానసిక వికాసానికి, శారీరక దృఢత్వానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని చదువుతోపాటు క్రీడలపై విద్యార్థులు దృష్టి పెట్టాలని కిర్లంపూడి మండలం వీరవరం గ్రామ టిడిపి అధ్యక్షుడు గొల్లపల్లి సూరిబాబు అన్నారు. వీరవరం గ్రామంలో ఉన్న శర్మ గారి వీధి చిన్నారులకు వాలీబాల్ బంతిని బహూకరించారు. ఈ సందర్భంగా సూరిబాబు మాట్లాడుతూ మానసిక వికాసానికి, శారీరక దృఢత్వానికి ఆటలు ఎంతగానో దోహదపడతాయని ఉద్దేశంతో గ్రామంలో ఉన్న అన్ని ఏరియాలో ఉన్న చిన్నారులకు వాలీబాల్ ను బహుకరించడం జరుగుతుందన్నారు.

## ముమ్మరంగా యూనిఫైడ్ సర్వే-ఎంపీడీవో ఏ రాజు.



**ఆలమూరు, పెన్ పవర్, ఫిబ్రవరి 04;**గ్రామాల్లో సర్వేలు ముమ్మరంగా జరుగుతున్నాయని, దానిని వేగవంతంగా పూర్తి చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఎంపీడీవో ఏ.రాజు తెలిపారు. ఇందులో భాగంగా మండల పరిధిలో జొన్నాడ, చొప్పెల్ల, ఆలమూరు గ్రామాల్లో బుధవారం ఆయన ప్రభుత్వ ప్రతిష్టాత్మక యూనిఫైడ్ ఫ్యామిలీ, వ్యక్తిగత సర్వేలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ ఇంటింటికి వెళ్లి సిబ్బంది నమోదు చేస్తున్న వివరాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సర్వేలో ప్రతి ఒక్కరి సమాచారం ఖచ్చితంగా నమోదు చేయాలని, ప్రజలు ఎటువంటి భయం లేకుండా ప్రభుత్వ పథకాల లబ్ధి కోసం తమ వివరాలు అందించాలన్నారు. డేటా నమోదులో ఎలాంటి పొరపాట్లు జరగకుండా అధికారులు జాగ్రత్త వహించాలని ఆయన స్పష్టం చేశారు. ఇదే సమయంలో ఆలమూరు గ్రామములోని బస్ స్టాండ్ వద్దగల భవిత మనో వికాస పాఠశాలలో పిల్లల సౌకర్యార్థం మండల పరిషత్ 15 వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రారంభించి, రూపు దిద్దుకొంటున్న ఆధునిక మరుగుదొడ్ల నిర్మాణం, స్వచ్ఛమైన తాగునీటి సదుపాయం వంటి మౌలిక వసతులు పర్యవేక్షించారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు మెరుగైన వసతులు కల్పించడం మన బాధ్యతని ఆయన పేర్కొన్నారు. నిధులను సద్వినియోగం చేస్తూ పాఠశాల రూపురేఖలు మార్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కట్ట శ్రీనివాసరావు, కార్యదర్శులు వై.అయ్యన్న, కె.కృష్ణ,మోక్షంజలి,ఇంజనీరింగ్ అసిస్టెంట్ ధర్మాజీ, తదితరులు పాల్గొన్నారు.

## శాప్ చైర్మన్ కు ఘన స్వాగతం



**పెద్దాపురం, పెన్ పవర్, ఫిబ్రవరి 4:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ (శాప్) చైర్మన్, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ. రవినాయుడుకు పెద్దాపురంలో ఘన స్వాగతం లభించింది. కాకినాడ జిల్లా పర్యటనలో భాగంగా బుధవారం ఆయన పెద్దాపురం మీదుగా వెళ్తుండగా, స్థానిక ఏడిబి రోడ్డు వద్ద పట్టణ తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఆయనకు పూలమాలలు వేసి ఘనంగా స్వాగతం పలికారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా క్రీడారంగం అభివృద్ధికి, యువత ఉన్నతికి. ఆయన చేస్తున్న కృషిని ఈ సందర్భంగా నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రంధి సత్యనారాయణ, మహమ్మద్ అరీఫ్ అలీ, యాళ్ల వీరబాబు, అనివిళ్ళ శాస్త్రి, మార్ని చిన్నా, బొడ్డు ఉదయ్ చౌదరి, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## 'పది' ఫలితాల్లో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలి.



**-జిల్లా విద్యాశాఖ అధికారి పిల్లి రమేష్**

**కిర్లంపూడి/ప్రత్తిపాడు,పెన్ పవర్, ఫిబ్రవరి 04**:వచ్చే నెలలో జరగనున్న పదవ తరగతి పరీక్షలలో విద్యార్థులు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా విద్యాశాఖ అధికారి పిల్లి రమేష్ అన్నారు.ప్రత్తిపాడు మండలం పెద శంకర్లపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను బుధవారం ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థుల సామర్థ్యాన్ని,వంద రోజులు ప్రత్యేక తరగతులను పరిశీలించారు.సబ్జెక్టు వారీగా ప్రతి టెన్త్ విద్యార్థినీ విద్యార్థులు విద్యా ప్రమాణాలను పాటించాలన్నారు.ప్రతిభ కలిగిన విద్యార్థులను షైనింగ్ స్టార్లుగా,వెనుకబడిన విద్యార్థులను రైజింగ్ స్టార్లుగా విభజించి రాబోయే టెన్త్ పరీక్షలకు వెనుకబడిన రైజింగ్ స్టార్లుగా తర్ఫీదు పొందేలా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని డీఈవో రమేష్ సూచించారు.అనంతరం 6,7 తరగతి విద్యార్థులు తరగతి గదులను పరిశీలించారు.ఆయన వెంట ఎంఈఓ,వి రాజుబాబు,హెచ్ఎం త్రిమూర్తులు, సిఆర్పిల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎలిపే రాంజీ ప్రసాద్,ఉపాధ్యాయులు ఉన్నారు.

## సస్యరక్షణతోనే అధిక దిగుబడులు




**పెద్దాపురం, పెన్ పవర్, ఫిబ్రవరి 4 :** ఉద్యాన పంటలైన మామిడి, జీడిమామిడిలో రైతులు సరైన సస్యరక్షణ పద్ధతులు పాటిస్తేనే నాణ్యమైన అధిక దిగుబడులు సాధించవచ్చని పెద్దాపురం హెచ్.ఆర్.ఎస్ సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ పి. సునీత పేర్కొన్నారు. బుధవారం ఉద్యానఎశాఖ ఆధ్వర్యంలో ఆర్.బి. పట్నం, కొండపల్లి గ్రామాల్లో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు.
ఈ సందర్భంగా ఆమె క్షేత్రస్థాయిలో తోటలను పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. ఉద్యాన అధికారి కె. శైలజ ప్రభుత్వ పథకాల ద్వారా రైతులకు అందే రాయితీల గురించి వివరించారు. మామిడి కవర్లు, పవర్ స్ప్రేయర్లు, బ్యాక్ ప్యాక్ స్ప్రేయర్లు,పవర్ వీడర్లపై చిన్న, సన్నకారు రైతులకు, ఎస్సీ, ఎస్టీ రైతులకు 50 శాతం రాయితీ వర్తిస్తుందని, అలాగే, డ్రిప్, స్ప్రింక్లర్ వ్యవస్థలను రాయితీపై పొందాలనుకునే రైతులు వెంటనే రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ సహాయకులు, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య శాఖ అవగాహనా ర్యాలీ




**కాకినాడ, పెన్ పవర్, ఫిబ్రవరి 4:**ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. జె. నరసింహా నాయక్ కార్యాలయం నుంచి సిబ్బందితో కలిసి ప్రజల్లో క్యాన్సర్‌పై అవగాహన కల్పించే ర్యాలీతో పాటు మానవహారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవనశైలిలో మార్పుల వల్ల అసంక్రమిత వ్యాధులు పెరుగుతున్నాయని, బీపీ, షుగర్‌తో పాటు క్యాన్సర్ కేసులు కూడా అధికంగా నమోదవుతున్నాయని తెలిపారు. చాలా కేసులు ఆలస్యంగా గుర్తించబడటంతో తీవ్ర చికిత్సలు అవసరమవుతున్నాయని పేర్కొన్నారు.
రోగులతో పాటు వారి కుటుంబాలు ఆర్థిక భారం, మానసిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయని, దీనికి పరిష్కారం ఆరోగ్య కరమైన జీవనశైలి, క్రమం తప్పకుండా స్క్రీనింగ్ పరీక్షలేనని సూచించారు. ముందుగా గుర్తిస్తే క్యాన్సర్ పూర్తిగా నయం చేయవచ్చని స్పష్టం చేశారు.18 సంవత్సరాల పైబడిన ప్రతి ఒక్కరికీ నోటి, రొమ్ము, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలను ప్రభుత్వం ఉచితంగా నిర్వహిస్తోందని, ప్రజలు ప్రభుత్వ ఆరోగ్య సిబ్బందికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్ర మంలో పలువురు వైద్యాధికారులు, సిబ్బంది, ఎన్‌సీడీ బృందాలు పాల్గొన్నారు.

## మామిడి పూత దశలో చీడపీడల నియంత్రణపై శిక్షణ




**జగ్గంపేట, పెన్ పవర్, ఫిబ్రవరి 4:** జగ్గంపేట మండలం గోవిందపురం గ్రామంలో బుధవారం ఉద్యాన శాఖ అధికారి ఎ.శ్రీవల్లి ఆధ్వర్యంలో మామిడి పూత దశలో చీడపీడల నియంత్రణపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమలో ఐ కార్ కేవీకే కలవచర్ల ఎన్ వి రఘునందన్ పాల్గొని రైతులకు అవగాహన కల్పించారు. మామిడి పూత దశలో మొదటి పిచికారీ పూత బయటకు వచ్చే ముందు లేదా పూమొగ్గలు కొద్దిగా కనిపిశీచిన వేంటనే పూలు పూర్తిగా వికసించకముందే లీటరు నీటికి లుంబ్ది సైహలోత్రిన్ 5 ఇ.స 1.5 మి.లీ.లేదా వేపనూనె 10000 పి.పి.యుం . 1 మి.లీ. మర్తయు సల్ఫ ర్ 80 శాతం డబ్ల్యూడీజీ 2.5గా కలిపి పిచికారి చేయాలన్నారు. రెండవ పిచికారీ పూత విచ్చకొని పూతపై కాయలు మిరియపు గింజ పరిమాణంలో ఉన్నప్పుడు లీటరు నీటికి థయోమిథాకామ్ 25శాతం డబ్ల్యూ.జి. 0.5 గ్రా. మరియు హెకా కోనజోల్ 2 మి.లీ కలిపి పిచికారి చేయడం ద్వారా తేనెమంచు పురుగును మరియు భూడిద తెగులును నివారించవచ్చన్నారు. తేనెమంచు పురుగు నివారణకు సస్య రక్షణ ముందులు పిచికారీ చేసేటప్పుడు ఆకుల పైన కాకుండా చెట్టు మొదలు కాండం, కొమ్మలపైన కూడా పిచికారి చేయాలన్నారు. వీలైనంత వరకు పురుగు మందులు తెల్ల పూత ఎక్కువగా ఉన్నప్పుడు పిచికారీ చెయ్యకూడదని వివరించారు. తదుపరి మామిడి జీడి మామిడి తోటలను పరిశీలించారు. కార్యక్రమంలో ప్రెసిడెంట్ కమ్మిల వెంకటేశ్వరావు, టీడీపీ నాయకుడు కొల్లు రామకృష్ణ, ఉద్యాన సహాయకులు రామకృష్ణ, రైతులు పాల్గొన్నారు.

## చింతలూరులో తెదేపా పార్టీ విస్తృతస్థాయి సమావేశం



**ఆలమూరు, పెన్ పవర్, ఫిబ్రవరి 04;**చింతలూరులో బుధవారం తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఆలమూరు మండల తెదేపా ప్రధాన కార్యదర్శి సలాది నాగేశ్వరరావు, సొసైటీ చైర్మన్ వంటిపల్లి సతీష్, తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు వైట్ల గంగరాజు తదితర ముఖ్య నాయకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. అందరూ సమన్వయంతో కలిసి పనిచేసి గ్రామాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను గుర్తించాలని సూచించారు.కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాల వివరాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకుని వెళ్లాలని అన్నారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. గ్రామానికి చెందిన తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# ఒక్క పటిష్ట జట్టు కూడా లేదు: వరల్డ్ కప్‌లో ఆస్ట్రేలియాకు ఇంత ఈజీ డ్రానా



**హైదరాబాద్ పెన్ పవర్:** వరల్డ్ కప్ లాంటి మెగా ఈవెంట్ అనగానే ఆస్ట్రేలియాకు ఎక్కడ లేని పూనకం వస్తుంది. ద్వైపాక్షిక సిరీస్ లు ఎలా ఆడినా వరల్డ్ లో తమలోని మరో కోణాన్ని చూపిస్తారు. ఐసీసీ ట్రోఫీలంటే ఈజీగా గెలిచే ఆస్ట్రేలియా మరో ట్రోఫీపై కన్నేసింది. ఐసీసీ 2026 టీ20 వరల్డ్ కప్ కు రంగం సిద్ధమైంది. మరో మూడు రోజుల్లో ఈ టోర్నీ గ్రాండ్ గా ప్రారంభం కానుంది. భారత్, శ్రీలంకలు సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్న ఈ మెగా టోర్నీ 2026 ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు ఈ టోర్నమెంట్ జరగనుంది. ఈ టోర్నీలో ఆతిథ్య జట్టు ఇండియాతో పాటు ఆస్ట్రేలియా కూడా టైటిల్ ఫేవరేట్ గా బరిలోకి దిగుతుంది. షెడ్యూల్ ప్రకారం ఆస్ట్రేలియా తమ గ్రూప్ మ్యాచ్‌లన్నింటినీ శ్రీలంకలో ఆడాల్సి ఉంది. దీంతో ఇప్పటికే ఆసీస్ జట్టు కొలంబోకు చేరుకుంది. ఫిబ్రవరి 11న ఐర్లాండ్‌తో వరల్డ్ కప్ పోరును ఆస్ట్రేలియా స్టార్ట్ చేయనుంది. ఫిబ్రవరి 13న జింబాబ్వే, ఫిబ్రవరి 16న శ్రీలంక, ఫిబ్రవరి 20న ఒమన్‌తో తలపడనుంది. ఇక్కడ ఒక విషయం గమనిస్తే ఆస్ట్రేలియా ఉన్న గ్రూప్-బి లో అన్ని చిన్న జట్లే ఉన్నాయి. ప్రతి గ్రూప్ లో రెండు పెద్ద జట్లు ఉన్నప్పటికి గ్రూప్-బి లో మాత్రం ఆస్ట్రేలియాకు తిరుగులేకుండా పోయింది. జింబాబ్వే, ఒమన్,ఐర్లాండ్ జట్లు ఆసీస్ కు కనీస పోటీ ఇచ్చే దశలో లేవు. శ్రీలంక కూడా ఇటీవలే ఇంగ్లాండ్ తో టీ20 సిరీస్ ఓడిపోయి ఢీలా పడింది. స్థాయికి తగ్గట్టుగా ఆడితే గ్రూప్ 'బి' లో ఆస్ట్రేలియా ఈజీగా నాలుగు మ్యాచ్ లు గెలిచి అలవోకగా సూపర్-8 బెర్త్ కన్ఫర్మ్ చేసుకునేలా ఉంది. అసలే ఐసీసీ టోర్నీలంటే చెలరేగి ఆడే ఆస్ట్రేలియాకు తమ గ్రూప్ లో చిన్న జట్లు వేయడం ఆశ్చర్యానికి గురి చేస్తుంది. ఈ గ్రూప్ పై క్రికెట్ ఫ్యాన్స్ అసంతృప్తిగా ఉన్నట్టు తెలుస్తుంది. ఇటీవలే శ్రీలంకలో ప్రెస్ కాన్ఫరెన్స్ లో పాల్గొన ఆస్ట్రేలియా కెప్టెన్ మిచెల్ మార్ష్ తమ జట్టు టీ20 వరల్డ్ కప్ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశాడు. స్టార్ ఆటగాళ్లు స్టార్క్, కమ్మిన్స్ అందుబాటులో లేకపోయినా ఆస్ట్రేలియా జట్టు అత్యంత పటిష్టంగా కనిపిస్తుంది. 2026, ఫిబ్రవరి 7 నుంచి ప్రారంభం కానున్న టీ20 వరల్డ్ కప్ కోసం ఆస్ట్రేలియా శనివారం (జనవరి 31) తమ తుది జట్టును ప్రకటించింది. 15 మంది పేర్లతో కూడిన టీమ్‌ను అనౌన్స్ చేసింది. ఈ మెగా టోర్నమెంట్ కోసం ఆసీస్ ఇప్పటికే తమ తాత్కాలిక జట్టును ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే.. వివిధ కారణాలతో తాత్కాలిక జట్టులో పలు మార్పులు చేస్తూ శనివారం తుది జట్టును ప్రకటించింది.

ఈ టీమ్‌లో ప్రధానంగా రెండు మార్పులు చోటు చేసుకున్నాయి. వెన్ను గాయం కారణంగా పాట్ కమ్మిన్స్ మెగా టోర్నీకి దూరం కాగా అతడి స్థానంలో బెన్ ద్వార్షుయిస్‌ను ఎంపిక చేసింది. ఇక, తాత్కాలిక జట్టులో ఉన్న మాట్ షార్ట్‌ను తప్పించి అతని స్థానంలో మాట్ రెన్షాను జట్టులోకి తీసుకుంది. సీనియర్ బ్యాటర్ స్టీవ్ స్మిత్ జట్టులో చోటు దక్కించుకోలేకపోయాడు.

**2026 టీ20 వరల్డ్ కప్ కు ఆస్ట్రేలియా స్క్వాడ్:**

మిచెల్ మార్ష్ (కెప్టెన్), జేవియర్ బార్ట్‌లెట్, కూపర్ కొన్నోలీ, టిమ్ డేవిడ్, బెన్ ద్వార్షుయిస్, కామెరాన్ గ్రీన్, నాథన్ ఎల్లిస్, జోష్ హాజిల్‌వుడ్, ట్రావిస్ హెడ్, జోష్ ఇంగ్లిస్, మాథ్యూ కుహ్నెమాన్, గ్లెన్ మాక్స్‌వెల్, మాథ్యూ రెన్షా, మార్కస్ స్టొయినిస్, ఆడమ్ జంపా

# నాలుగైదు రోజుల్లో పాకిస్థాన్ దారికొస్తుంది: రవిచంద్రన్ అశ్విన్



- మ్యాచ్ జరిగితే చూడాలని ఆసక్తిగా ఉందన్న రవిచంద్రన్ అశ్విన్
- మ్యాచ్ జరగకుంటే పాకిస్థాన్ భారీ ఆర్థిక నష్టాలను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరిక
- ఇరుజట్ల మధ్య తటస్థ వేదికల్లో మ్యాచ్‌లు కాబట్టి వేదిక సమస్య కాదని వ్యాఖ్య

**హైదరాబాద్ పెన్ పవర్:** భారత్, పాకిస్థాన్ మధ్య క్రికెట్ మ్యాచ్ జరిగితే చూడాలని ఆసక్తిగా ఎదురు చూస్తున్నానని టీమిండియా మాజీ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ అన్నాడు. టీ20 ప్రపంచకప్ 2026 ముంగిట పాకిస్థాన్ వివాదం వేళ ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. భారత్, పాకిస్థాన్ మధ్య వంద శాతం మ్యాచ్ జరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశాడు. నాలుగైదు రోజుల్లో దాయాది దేశం దారికి వస్తుందని అభిప్రాయపడ్డాడు.వంద శాతం ఇరుదేశాల మధ్య మ్యాచ్ జరుగుతుందని ఆయన అన్నాడు. ఒకవేళ పాకిస్థాన్, భారత్ మధ్య మ్యాచ్ జరగకుంటే ఆ దేశం భారీ ఆర్థిక నష్టాలను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించాడు. బ్రాడ్‌కాస్టర్లు కూడా పెద్ద మొత్తంలో నష్టపోతారని, ఆ ప్రభావం అన్ని దేశాల క్రికెట్ బోర్డులపై పడుతుందని అన్నాడు. ఐసీసీ సమావేశంలోనూ ఈ అంశం చర్చకు వస్తుందని పేర్కొన్నాడు. పాకిస్థాన్ సూపర్ లీగ్ (పీఎస్ఎల్) కోసం విదేశీ ఆటగాళ్లకు ఎన్ఓసీలు రావని చెప్పాడు.భారత్, పాకిస్థాన్ ఇప్పటికే తటస్థ వేదికల్లో పోటీ పడుతున్నాయని, కాబట్టి ఇక్కడ ఇరుదేశాల మధ్య మ్యాచ్‌లకు వేదిక అనేది కారణం కాదని పేర్కొన్నాడు. ఒక ప్రత్యర్థితో ఆడనని చెప్పడం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని అన్నాడు. పాకిస్థాన్‌కు ఆ దేశమే శత్రువని, ఇందుకు వారి మైండ్ సెట్ కారణమని అన్నాడు. కాగా, ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు టీ20 ప్రపంచ కప్ 2026 భారత్, శ్రీలంక వేదికగా జరగనుంది. అయితే బంగ్లాదేశ్‌కు మద్దతుగా పాకిస్థాన్ ఫిబ్రవరి 15న కొలంబోలో భారత్‌తో జరగనున్న మ్యాచ్‌ను బహిష్కరిస్తున్నట్టు ప్రకటించింది.

# టీ20 వరల్డ్ కప్ పై ధోనీ ఏమన్నారంటే..!

- ఈసారి అన్నీ ప్రమాదకరమైన జట్లే ఆడుతున్నాయన్న ధోనీ
- టీమ్ ఇండియా మరింత ప్రమాదకరమైన జట్టని వ్యాఖ్య
- పొట్టి ఫార్మాట్ లో ఆటగాళ్లపై ఒత్తిడి ఎక్కువగా ఉంటుందని వెల్లడి



**హైదరాబాద్ పెన్ పవర్:** టీ20 ప్రపంచ కప్ ఈ నెల 7 నుంచి ప్రారంభం కానున్న విషయం తెలిసిందే. భారత్, శ్రీలంక వేదికగా జరగనున్న ఈ పొట్టి ప్రపంచకప్ విజేతగా నిలవబోయే జట్టు ఏదనే దానిపై మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోని తన అభిప్రాయాలను పంచుకున్నారు. ఓ ఇంటర్వ్యూలో ధోనీ మాట్లాడుతూ భారత జట్టుపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఈసారి టీ20 వరల్డ్ కప్ లో పాల్గొంటున్న జట్లన్నీ ప్రమాదకరమైనవేనని చెప్పారు.అయితే, అన్ని జట్లలోకి భారత్ మరింత ప్రమాదకరమైన జట్టు అని, మన కుర్రాళ్లు అద్భుతమైన ఫామ్ లో ఉన్నారని చెప్పారు. పొట్టి ఫార్మాట్ లో ఆటగాళ్లపై ఒత్తిడి ఎక్కువగా ఉంటుందని, భారత జట్టులోని ఆటగాళ్లు అందరికీ ఒత్తిడిలో ఆడిన అనుభవం పుష్కలంగా ఉందని అన్నారు. ఎవరు ఏ పాత్ర పోషించాలో జట్టులోని సభ్యులకు స్పష్టంగా తెలుసని ధోనీ చెప్పారు. మంచి జట్టుకు ఉండాల్సిన లక్షణాలన్నీ టీమ్ ఇండియాలో ఉన్నాయని వివరించారు.

**అదే భయపెడుతోంది..**

మ్యాచ్ జరిగే వేదికల్లో వాతావరణం తనను కలవరపరుస్తోందని ధోనీ చెప్పారు. శీతాకాలం కావడంతో కొన్ని నగరాల్లో మంచు కురుస్తోందని, మ్యాచ్ పై దీని ప్రభావం చాలా ఉంటుందని వివరించారు. ఇది చాలా విషయాలను ప్రభావితం చేస్తుందని, తాను ఆడుతున్న సమయంలోనూ డ్యూ (మంచు) అంటే భయాందోళనలకు గురయ్యానని చెప్పారు. ఇలాంటి సమయంలో టాస్ కీలక పాత్ర పోషిస్తుందని ధోని చెప్పుకొచ్చారు.

సాక్షి మాలిక్ యొక్క ఎఫర్ట్‌లెస్ జనవరి గ్లో



# నాని 'డబుల్' దూకుడు.. జోష్ కొనసాగించడం పక్కానా?



నేచురల్ స్టార్ నాని అంటే టాలీవుడ్ ప్రేక్షకులకు ముందుగా గుర్తుకొచ్చేది సహజమైన నటన, కథలకు ప్రాధాన్యత ఇచ్చే సెలెక్షన్. కెరీర్ ప్రారంభం నుంచే బాయ్ నెక్స్ట్ డోర్ ఇమేజ్ తో ప్రేక్షకుల మనసులు గెలుచుకున్న నాని, ఇప్పుడు స్టార్ హీరోగా మాత్రమే కాదు.. నిర్మాతగానూ తనదైన ముద్ర వేస్తున్నారు. హీరోగా వరుస విజయాలు సాధిస్తున్న ఆ స్టార్, నిర్మాతగా కూడా అదే జోష్ కొనసాగిస్తారా అన్న ఆసక్తి ఇండస్ట్రీలో పెరుగుతోంది. దసరాతో మాస్ అవతార్ లో అదరగొట్టిన నాని, హాయ్ నాన్నతో ఎమోషనల్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ గా ప్రేక్షకులను కట్టిపడేశారు. ఆ తర్వాత కూడా వరుస హిట్స్ అందుకున్నారు. భిన్నమైన కథలను ఎంచుకుంటూ హిట్స్ అందుకోవడం ఆయన ప్రత్యేకత. ఇప్పుడు ది ప్యారడైజ్ వంటి భారీ అంచనాలు ఉన్న ప్రాజెక్ట్ తో మరోసారి కొత్త కథతో ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమవుతున్నారు.హీరోగా ఆయన కెరీర్ స్పీడ్ చూస్తుంటేడ మరో లెవల్ కు వెళ్లేలా కనిపిస్తోంది. ఇదే సమయంలో నిర్మాతగా కూడా నాని తీసుకుంటున్న నిర్ణయాలు ఇండస్ట్రీ దృష్టిని ఆకర్షిస్తున్నాయి. వాల్ పోస్టర్ సినిమాస్ బ్యానర్ పై కంటెంట్ బేస్డ్ సినిమాలను నిర్మిస్తూ కొత్త దర్శకులు, కొత్త కథలకు వేదిక కల్పిస్తున్నారు నాని. ఇప్పటికే హిట్ ఫ్రాంచైజ్ తో థ్రిల్లర్ జానర్ లో మంచి బ్రాండ్ క్రియేట్ చేశారు. ప్రతి పార్ట్ ప్రేక్షకులను థ్రిల్ చేస్తూ కమర్షియల్ సక్సెస్ సాధించింది. అలాగే చిన్న సినిమాగా వచ్చిన కోర్ట్ అనూహ్యంగా బాక్సాఫీస్ వద్ద లాభాలు తెచ్చిపెట్టింది. తక్కువ బడ్జెట్ తో తెరకెక్కిన ఆ చిత్రం 2025లో అత్యధిక లాభాలు సాధించిన చిన్న చిత్రాల్లో ఒకటిగా నిలవడం విశేషం. దీంతో నిర్మాతగా నాని కథలపై పెట్టే నమ్మకం, ప్లానింగ్ ఎంత పక్కాగా ఉందో మరోసారి రుజువైంది. 2026లో నిర్మాతగా నాని నుంచి ఎలాంటి సినిమాలు లేకపోయినాడ 2027 కోసం మాత్రం భారీ ప్లాన్ రెడీ చేస్తున్నారట.ఒకేసారి మూడు ప్రాజెక్టులను లైనప్ లో పెట్టడం విశేషం. అందులో ఒకటైన హిట్ 4లో తమిళ స్టార్ కార్తీ హీరోగా నటించనున్నారు. శైలేష్ కొలను దర్శకత్వంలో తెరకెక్కనున్న ఆ చిత్రం పై భారీ అంచనాలు ఉన్నాయి. కోర్ట్ దర్శకుడు రామ్ జగదీష్ తో మరో సినిమా ప్లాన్ చేస్తుండగా, దుల్కర్ సల్మాన్ హీరోగా నటించే అవకాశాలు ఉన్నాయి. తన సోదరి దీప్తి ఘంటా దర్శకత్వంలో ఒక చిన్న బడ్జెట్ సినిమా కూడా నిర్మించబోతున్నారు నాని. మొత్తానికి హీరోగా వరుస హిట్స్ తో దూసుకుపోతున్న నానిడ నిర్మాతగా కూడా అదే సక్సెస్ ట్రాక్ కొనసాగిస్తారా అన్న చర్చ మొదలైంది. కథలపై నమ్మకం, కొత్త టాలెంట్ కు అవకాశం, కంటెంట్ కు ప్రాధాన్యత.. ఇవన్నీ చూస్తుంటే వాల్ పోస్టర్ సినిమాస్ బ్యానర్ నుంచి మరోసారి విజయాల పరంపర కొనసాగడం ఖాయమే అనిపిస్తోంది. హీరోగానే కాదు.. నిర్మాతగానూ నాని డబుల్ దూకుడు చూపించడానికి సిద్ధమయ్యారనే చెప్పాలి.

పాలక్ తివారీ యొక్క బ్లాక్ గ్లామ్ మూమెంట్



Printed By Published By Gantyada Apparao On Behalf Of Gantyada Apparao, Printed At Sri Sai Ganga Printers And Publishers Flat No : 504, Bharat Towers, 5th Lane Dwarakanagar, Visakhapatnam, Andhra Pradesh - 530016, And Published At 4-79, Revenue Colony, Tammireddy Palem, Kottapeta Editor : Gantyada Apparao. PRGI Registration No. "APTEL/25/A3664 , e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965